## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల వైద్య సౌకర్యాలపై వినతి

మంచిర్యాల, 13,ఏప్రిల్ (ప్రజా జ్యోతి): రాష్ట్రంలో రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ తరఫున ప్రభుత్వాన్ని మరియు సింగరేణి సంస్థను విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు డి. రామచందర్ రావు సంబంధిత అధికారులకు సోమవారం లేఖ రాసి పలు కీలక డిమాండ్లను వివరించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో బొగ్గు పరిశ్రమ కీలక పాత్ర పోషించిందని, ఈ రంగంలో పనిచేసిన సింగరేణి ఉద్యోగులు కఠినమైన మరియు ప్రమాదకర పరిస్థితుల్లో తమ జీవితాలను గడిపారని గుర్తుచేశారు.




మంగళవారం 14 ఏప్రిల్ 2026 పేజీలు : 8

# గతంలో లొంగిపోయిన మాజీ మావోయిస్టు సభ్యులకు ఇళ్ల స్థలాలు



అమర పోలీసు కుటుంబానికి సాయం, కారుణ్య నియామక పత్రాలు

డిజిపి శివ ధర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ




గతంలో జనజీవన స్రవంతిలో కలి సిన మాజీ సిపిఐ మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇళ్ల స్థలాలు అందజేశారు. బోథ్ దళానికి చెందిన కొమ రం సుశీల ఏరూపక్క 29.01.1992న లొంగిపోగా, కుంటాల/బోథ్ దళాలకు చెందిన కుమరం సక్కుబాయి ఏ వసంతక్క 24.04.2001న పోలీసులకు లొంగిపో యారు. ఈ ఇద్దరు లొంగిపోయిన సభ్యుల కు రావలసిన లబ్ధిలు కల్పించి, సో మవారం రాష్ట్ర డిజిపి బి శివ ధర్ రెడ్డి చేతుల మీదుగా ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టల వాడలో ఇళ్ల స్థలాలు అందజేశారు.

## డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధిచేసి పూలమాల వేసి దీపారాధన నిర్వహించిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు

ఏప్రిల్ 13, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గం కౌటాల మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏప్రిల్ 14 తేదీ రోజున నిర్వహించ బడే అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు.అనంతరం దీపారాధన నిర్వహించి స్వతంత్ర భారతదేశంలో వారు చేసిన సేవలను కొనియాడుతూ...ఈ సందర్భంగా శాసన సభ్యులు హరీష్ రావు మాట్లాడుతూ నవీన భారత నిర్మాణంలో ప్రముఖులైన డా.బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక న్యాయం దిశగా భారతదేశాన్ని నడిపించారని తెలిపారు. వారి స్ఫూర్తితో ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త ముందుకు సాగి వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మండల అధ్యక్షులు కుంచాల విజయ్,మాజీ జడ్పీటీసీ ఎల్మలే మల్లయ్య,మాజీ ఎంపీటీసీ దుర్గం మోతిరాం, బందురావు, భాజపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నవారు.



## ప్రయాణికుల భద్రతనే లక్ష్యంగా ఆర్టీసీ బస్సులో సిసిటీవీ కెమెరాల ఏర్పాటు

"బస్సులో భరోసా" కార్యక్ర మం ప్రారంభం

175 బస్సుల్లో, 175 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు

జిల్లా చరిత్రలోనే మొట్ట మొద టిసారిగా బస్సుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు

ప్రయాణికుల భద్రతను మరింత బలోపేతం చేయాలనేల క్ష్యంతో ఆదిలాబాద్ జిల్లా పో లీసు యంత్రాంగం ఆధ్వర్యం లో వినూత్న చర్యలు చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా "బస్సులో భరోసా" కార్యక్రమం కింద జిల్లా లో నడుస్తున్న ఆర్టీసీ బస్సులన్నింటిలో



# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల వైద్య సౌకర్యాలపై వినతి

మంచిర్యాల, 13,ఏప్రిల్ (ప్రజా జ్యోతి): రాష్ట్రంలో రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ తరపున ప్రభుత్వాన్ని మరియు సింగరేణి సంస్థను విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు డి. రామచందర్ రావు సంబంధిత అధికారులకు సోమవారం లేఖ రాసి పలు కీలక డిమాండ్లను వివరించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో బొగ్గు పరిశ్రమ కీలక పాత్ర పోషించిందని, ఈ రంగంలో పనిచేసిన సింగరేణి ఉద్యోగులు కఠినమైన మరియు ప్రమాదకర పరిస్థితుల్లో తమ జీవితాలను గడిపారని గుర్తుచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి ఆరోగ్య అవసరాలను ప్రభుత్వం, సంస్థలు ప్రాధాన్యంగా తీసుకొని తగిన వైద్య సదుపాయాలు కల్పించడం బాధ్యతగా భావించాలని కోరారు. ప్రస్తుతం రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వైద్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌లో నివసిస్తున్న వారికి అవుట్‌పేషెంట్ సేవలను విస్తరించాలని, సింగరేణి ఆసుపత్రుల్లో కోల్ ఇండియా ఒప్పందం అవసరం లేకుండా ఉచిత ఇన్‌పేషెంట్ చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సీపీఆర్ఎంఎస్ (నాన్-ఎగ్జిక్యూటివ్) పథకం కింద అదనంగా రూ.2 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో రిటైర్డ్ ఉద్యోగులకు ఎలాంటి షరతులు లేకుండా ఉచిత వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా హైదరాబాద్‌లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు జరుగుతుండడం హర్షణీయమని, ఇది రిటైర్డ్ ఉద్యోగులకు ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు.

ఈ అంశాలపై సంబంధిత అధికారులు త్వరితగతిన స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ తరపున కోరారు.

# రాపల్లి గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు



హెల్మెట్ తప్పనిసరి... మద్యం సేవించి వాహనాలు నడపొద్దు మంచిర్యాల ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల, 13,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హాజీపూర్ మండలంలోని రాపల్లి గ్రామంలో రహదారి భద్రత కమిటీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. అనంతరం ఆర్ అండ్ బి, పోలీసు అధికారులకు రహదారి భద్రతను మరింత బలోపేతం చేసేలా పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ

**మత్తు డ్రైవింగ్, ఓవర్ స్పీడ్‌పై పోలీసులు హెచ్చరికలు**




**మంచిర్యాల, 13, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** పోలీసు శాఖ శ్రీరాంపూర్ సీఐ ఆదేశాల మేరకు ఎస్సై సంతోష్ ఆధ్వర్యంలో "అరైవ్ ఆ లైవ్" కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ బాలాజీ స్కూల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సంతోష్ మాట్లాడుతూ, మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడపడం, సీటుబెల్ట్ ధరించకపోవడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించడం, ఓవర్ స్పీడ్ వంటి కారణాల వల్లే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నాల్గవ డివిజన్ పోలీస్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో రోడ్డు భద్రత డివిజన్ కమిటీని 12 మంది సభ్యులతో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా 4 వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ పాల్గొనగా, 4వ డివిజన్ ఆఫీసర్ ఎం. నాగార్జున, అంగన్వాడీ టీచర్ పి. సుమలత, పీహెచ్‌సీ డాక్టర్ సాయి ప్రణతి, ఏఎన్ఎం త్రివేణి, ఆశా కార్యకర్తలు శ్యామల, స్వర్ణలత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. యువకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం డాక్టర్ సాయి ప్రణతి ఆధ్వర్యంలో అతిథులను సన్మానించడం జరిగింది.

## లారీ గ్యారేజ్ మరియు వెల్డింగ్ వర్క్ షాప్ ప్రారంభం



ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్

**మంచిర్యాల, 13, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని సాయికుంటా ప్రాంతానికి చెందిన చిప్పకుర్తి తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "తిరుపతి లారీ గ్యారేజ్ మరియు వెల్డింగ్ వర్క్ షాప్"ను (100 ఫీట్ల రోడ్డుపై) బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇటువంటి వర్క్ షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. వ్యాపార రంగంలో ముందుకు రావాలనే సంకల్పంతో తిరుపతి చేసిన ఈ ప్రయత్నం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పడాల రవీందర్, బల్లికొండ రమేష్, నక్క తిరుపతి, వేణుగోపాల్, రామగిరి శ్రీకాంత్, ఎం.డి. షకీల్ తదితరులు, అలాగే పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## బెజ్జూరు మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం కరపత్రాల ఆవిష్కరణ



**బెజ్జూరు ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 18న నిర్వహించనున్న హిందూ సమ్మేళనానికి సంబంధించి కరపత్రాలను బెజ్జూరు మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు..ఈ కార్యక్రమం దుర్గం సరోజ, తిరుపతి, ఉప సర్పంచ్ ఆదర్శ్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు సామల తిరుపతి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ఆరఎస్ఎస్ బెజ్జూరు మండల ప్రముఖులు తంగడపల్లి నీలేష్, ఖండ బౌద్ధిక్ ప్రముఖ లింగం పద్మాకర్, ఖండ కార్యవాహ పొట్టి విలాస్, కోట రాజన్న, కనికుంట్ల వెంకటేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు. హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం

### జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 13 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని పోలీసు ముఖ్య కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతం



గా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలో అప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పేర్కొన్నారు.

# గతంలో లొంగిపోయిన మాజీ మావోయిస్టు సభ్యులకు ఇళ్ల స్థలాలు

### అమర పోలీసు కుటుంబానికి సాయం, కారుణ్య నియామక పత్రాలు

### డిజిపి శివ ధర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ







**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** గతంలో జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ సిపిఐ మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇళ్ల స్థలాలు అందజేశారు. బోథ్ దళానికి చెందిన కొమరం సుశీల ఏరూపక్క 29.01.1992న లొంగిపోగా, కుంటాల/బోథ్ దళాలకు చెందిన కుమరం సక్కుబాయి ఏ వసంతక్క 24.04.2001న పోలీసులకు లొంగిపోయారు. ఈ ఇద్దరు లొంగిపోయిన సభ్యులకు రావలసిన లబ్ధిలు కల్పించి, సోమవారం రాష్ట్ర డిజిపి బి శివ ధర్ రెడ్డి చేతుల మీదుగా ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టల వాడలో ఇళ్ల స్థలాలు అందజేశారు.అదే విధంగా, అల్లంపల్లి ఫైరింగ్ ఘటనలో మరణించిన పీసీ జె. ముకుందరావు కుటుంబానికి అండగా, మావల మండలం దుబ్బగూడా గ్రామంలో ఇంటి స్థలం పట్టా పా స్ బుక్‌ను ఆయన భార్య విమలకి అందజేశారు.

**ఆలంపల్లి ఘటన.....**

1987 సంవత్సరంలో కడెం మండలం ఆలంపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, పోలీసుల మధ్య జరిగిన భీకరమైన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఎస్సైలతో సహా 11 మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారు. ఆలంపల్లిలో పో లీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి మావోయిస్టుల గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో, మావోయిస్టులు పన్నాగంతో పోలీసులను రప్పించి పైశాచికంగా తుపాకులతో కాల్చారు. ఉమ్మడి జిల్లాలో ఇదే అతి పెద్ద ఎన్ కౌంటర్, ఈ ఘటన జ్ఞాపకార్థం పోలీస్ హెడ్ క్వార్టర్ లో మూడంతస్తుల భవనం అలంపల్లి కాంప్లెక్స్ నిర్మించారు. ఇక కారుణ్య నియామకా ల కింద, విధుల్లో ఉండగా మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం సాయం అందించింది.ఏఆర్ ఎచ్ సి ఆర్. దిగంబర్ 2025లో గుండెపోటుతో మృతిచెంద గా, ఎస్ బి ఐ శాలరీ ప్యాకేజీ కింద రూ.10 లక్షలు కుటుంబ సభ్యులకు అందజేశారు. అ లాగే, ఎస్ఐపి పి.శివాజీ 20 26లో అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుమారుడు పృధ్వికి రెవెన్యూ శాఖలో జూ నియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. ఎచ్ సి రమణ రెడ్డి 2025లో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యుడికి కూడా రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం లొంగి పోయిన మాజీ మావోయిస్టు సభ్యుల పునరావాసానికి, అ లాగే విధుల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కు టుంబాలకు అండగా నిలు స్తోందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి అండ్ ఎల్ ఐజి గజరావ్ భూ పాల్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరి పాలన అదనపు ఎస్పి పి మౌ నిక, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో ప్రజలకు మెరుగైన పాలన

సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న



**లోకేశ్వరం ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజలకు మెరుగైన పాలన అందించే అవకాశం దక్కిందని అబ్దుల్లాపూర్ గ్రామ సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న అన్నారు సోమవారం రోజున ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని లోకేశ్వర్ ఎస్సై అశోక్ తో కలసి నిర్వహించారు ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్లే ముందు శిరస్రం ధరించాలని లేనియెడల జరగాల్సిన నష్టం జరిగిపోతుందని ఇంటి వాళ్ళు అనాధలుగా మారే అవకాశం ఉందని ఆయన అన్నారు మద్యం సేవించి వాహనం నడపకూడదని ఆయన పేర్కొన్నారు బైక్ పైన వెళితే ఇద్దరు హెల్మెట్ ధరిస్తే చాలా బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు ఎక్కడైనా బోరు బావులు తెరిచి ఉంటే తక్షణమే ఈ కార్యక్రమం ద్వారా మూసివేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు క్షణికా వేశానికి లోనై మద్యం తాగి వాహనం నడితే ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న విషయం గమనించాలని ఆయన ఆవేదనతో ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయినాథ్ పంచాయతీ కార్యదర్శి రాజు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు వార్డ్ మెంబర్లు ప్రజలు పాల్గొన్నారు

## ప్రజాజ్యోతి కథనానికి స్పందన: పంట పొలాలను పరిశీలించిన అధికారులు

-అడవి పందుల దాడిలో నష్టపోయిన రైతుకు భరోసా

-ఫారెస్ట్, అగ్రికల్చర్ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



**నేరడిగొండ, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలో ఈ నెల 11వ తేదీన ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన అడవి పందుల బీభత్సం - చేతికొచ్చిన పంట నేలమట్టం అనే కథనానికి అధికారులు సానుకూలంగా స్పందించారు. పత్రికా వార్తతో కదిలిన అటవీ మరియు వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం బాధిత రైతు పొలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కుప్టి గ్రామ శివారులోని రైతు మేకల దశరథ కు చెందిన జొన్న పంటపై అడవి పందులు దాడి చేసి ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నేరడిగొండ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఎఫ్‌బిఓ రాజేశ్వరి,కుమారి క్లస్టర్ ఏఈఓ ఆర్. సాయికీర్తన కలిసి దెబ్బతిన్న జొన్న పంటను క్షుణ్ణంగా పరిశీలించారు. పంట నష్టం జరిగిన తీరును అంచనా వేసి, వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అడవి పందుల దాడి వల్ల రైతుకు భారీ నష్టం వాటిల్లిందని, క్షేత్రస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు పంపి నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నుండి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన 'ప్రజా జ్యోతి' పత్రికను పలువురు అభినందించారు.

## కార్యవర్గం ఎన్నిక



**లోకేశ్వరం ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో సోమవారం రోజున సర్పంచ్ దడిగే జయలలిత అధ్యక్షతన అంగన్వాడి సెంటర్ 2 లో పోషక ఆహార కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి రాజు మెంబర్లు ఆశ కార్యకర్తలు పోషకులు పాల్గొన్నారు

## ఆదిలాబాద్ లో ఆలంపల్లి కాంప్లెక్స్

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)**ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలో జరిగిన అతిపెద్ద ఎన్ కౌంటర్ లో మృతి చెందిన పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో అల్లం పల్లి కాంప్లెక్స్ మూడంతస్తుల భవణం నిర్మించారు.1987 సంవత్సరంలో కడెం మండ లం ఆలంపల్లి అటవీ ప్రాంతం లో మావోయిస్టులు, పోలీసు ల మధ్య భీకరమైన ఎదురు కాల్పుల్లో ఇద్దరు ఎస్సైలతో సహ 11 మంది పోలీసులు మృతిచెందారు. ఆలంపల్లిలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి మావోయిస్టుల గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో మావోయిస్టులు పన్నాగంతో పోలీసులను రప్పించి పైశా చికంగా తుపాకులతో కాల్చారు. ఉమ్మడి జిల్లాలో ఇదే అతి పెద్ద ఎన్ కౌంటర్.ఈ ఘటన జ్ఞాపకార్థం పోలీస్ హెడ్ క్వార్టర్లో మూడంతస్తుల భవనం అలంపల్లి కాంప్లెక్స్ నిర్మించారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**ఐటీడీఏ పరిపాలన అధికారి దామోదర స్వామి**



**ఉట్నూరు, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖా స్తులపై క్షేత్రస్థాయి లో పరిశీ లించి త్వరగా పరిష్కరించే వి ధంగా అధికారులు సమన్వ యంతో చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ ఏవో దా మోదర్ స్వామి అన్నారు. సోమవారం కార్యాలయం నిర్వ హించి న ప్రజావాణి కార్యక్ర మంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కెరమెరి మండలం సంఘవి గ్రామానికి చెందిన మాడవి రాంబాయి తనకి రైతు భరోసా మంజూరు కల్పించమని, ఉట్నూర్ మండలం వేణు నగర్ గ్రామానికి చెందిన రాథోడ్ సుభాష్ తనకి ఇందిరమ్మ ఇల్లు కొరకు అర్జీ కోరారు. మంచిర్యాల మండలం మంచి ర్యాల గ్రామానికి చెందిన ఆత్రం రవికిరణ్ తనకి బిసినెస్ లోన్ మంజూరు కల్పించమని అర్జీ కోరారు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పించ న్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో కాకతీయ కాలం నాటి ఉమామహేశ్వర విగ్రహాల గుర్తింపు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 13 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లా చరిత్రకు మరింత బలాన్ని చేకూర్చే కీలక ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. నిర్మల్ పట్టణానికి సమీపంలోని గండి రామన్న క్షేత్రం వద్ద రాతి గుట్టల మధ్య ఉన్న సహజ గుహలో కాకతీయ కాలానికి చెందిన రెండు ఉమామహేశ్వర విగ్రహాలను గుర్తించా రు.ఈ విగ్రహాలు సుమారు క్రీ.శ. 10వ నుండి 11వ శతాబ్దాల మధ్యకాలానికి చెందినవిగా అంచనా వేస్తున్నారు. నల్లటి కఠిన శిల (బసాల్ట్)పై చెక్కబడిన ఈ విగ్రహాలలో ఒకటి, ఉమాదేవి లలితాసనంలో శివుని ఒడిలో కూర్చుని ఉండగా, శివుడు జటాజూటధారితో, శాంత స్వరూపంతో దర్శనమిస్తున్నాడు.శివుని చేతుల్లో డమరుకం, త్రిశూలం స్పష్టంగా కనిపిస్తున్నాయి. శిల్పకళలో శివ–పార్వతులకు ఆభరణాలు సున్నితంగా చెక్కబడి ఉండటం ఆకాలపు శిల్పుల నైపుణ్యాన్ని తెలియజేస్తుంది. విగ్రహం అడుగుభాగంలో శివుని వాహనం నంది ప్రతిష్ఠితంగా ఉంది.ఇదే గుహలో మరో ఉమామహేశ్వర విగ్రహం నంది వాహనంపై విరాజిల్లుతున్న దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అటవీ ప్రాంతంలో ఉన్న సహజ రాతి గుహలో ఈ విగ్రహాలు వేల సంవత్సరాలుగా నిలిచి ఉండటం విశేషం. ఉమామహేశ్వర స్వరూపం దాంపత్య సౌఖ్యం, కుటుంబ శాంతి, ఐక్యతకు ప్రతీకగా భావించబడుతుందని భక్తుల విశ్వాసం.

## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తాం

రాయి గూడ గ్రామస్తుల తీర్మానం

తీర్మానం ప్రతి డిజిపి కి అందజేత



**సిరికొండ, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** ఇక నుంచి రోడ్డు బద్రతా నియమాలు పాటిస్తామని ఆదివాసి గిరిజన గ్రామమైన రాయి గూడ గ్రామస్తులు ఏక గ్రీవంగా తీర్మానించారు. సర్పంచ్ పేందుర్ లక్ష్మణ్ రావు అ ధ్యక్షతన ప్రత్యేక గ్రామపంచా యతీ సమావేశం నిర్వహించి రోడ్డు భద్రత అంశములు చర్చించి ఏకగ్రీవంగా తీర్మానిం చారు.ఈ తీర్మాన ప్రతిని సోమవారం గుడి హత్నూర్ మం డలంలోని ఎస్. కన్వెన్షన్ హాల్ లో జరిగిన అరైవ్ అలైవ్ కా ర్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి కి అందజేశారు.తమ గ్రామంలో ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ నిబం ధనలు పాటిస్తామని, గ్రామంలో ద్విచక్ర వాహన దారులం దరు తప్పకుండా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడుపు తామని, గ్రామంలో ఇతర గ్రామాల వారు హెల్మెట్లే కుండా ద్విచక్ర వాహనంతో ప్ర వేశించడం నిషేధించామని వారు ఆ తీర్మానించిన పత్రం లో పేర్కొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే

**– సానుకూలత**

**–త్వరలోనే బోర్వెల్, వీధి దీపాల ఏర్పాటు: ఎమ్మెల్యే హామీ**



**నేరడిగొండ ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి:** నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామస్తులు సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఒకటవ వార్డులో నెలకొన్న సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రధాన సమస్యలైన తాగునీటి ఎద్దడి, వీధి దీపాల కొరతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.తమ కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే కొత్త బోర్వెల్ వేయించాలని గ్రామ పెద్దలు, యువకులు కోరారు. అదేవిధంగా రాత్రి సమయాల్లో వెలుతురు లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, (స్ట్రీట్ లైట్స్ ) ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామస్తుల విన్నపంపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని, త్వరలోనే బోర్వెల్ తో పాటు వీధి దీపాలను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. సమస్యను వివరించిన వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గడ్డం భీమ్ రెడ్డి, వార్డు వివేక్, వార్డు ప్రశాంత్, వార్డు అమరేందర్, పి. నితిన్, బి. రాము, వి. వంశీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు ,అంతటా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

**ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 13 ,( ప్రజాజ్యోతి ).** రైతులు తమ పంటను తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని నియోజకవర్గంలో రైతాంగానికి సరిపడ మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. సోమవారం గొల్లమాడ, తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన రైతులు తమ గ్రామాల్లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాల సబ్ సెంటర్ లు ఏర్పాటు చేయాలని భైంసా లో వినతి పత్రం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల పంటను పూర్తి స్థాయి లో ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడిం చారు.కొన్ని చోట్ల కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, అవసరమైన చోట్ల కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.. ఈ పాటికి సమస్యను అధికారులకు, సంబంధిత మంత్రికి తెలియజే యడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు విషయం లో ప్రభుత్వం జాప్యం చేస్తే రైతుల పక్షాన ఆందోళన బాట పడతానని చెప్పారు. ఎమ్మెల్యే కు వినతి పత్రం సమర్పించిన వారిలో తిమ్మాపూర్ సర్పంచ్ రాజేందర్, గొల్లమాడ మాజీ సర్పంచ్ చిన్న మహేష్, నాయకులు వినోద్ రెడ్డి, సత్యం, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో ఉంచ వద్దు

**తక్షణమే పరిష్కరించాలి**
**అదనపు కలెక్టర్ రాజేశ్వర్**



**ఆదిలాబాద్ బ్యూరో,ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, అత్యంత ప్రాధా న్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆశతో కార్యాలయానికి వస్తారని, వారి అర్జీలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును సునిశితంగా పరిశీలించి, శాఖల వారీగా సమీక్షించి తక్షణ చర్యలు చేప ట్టాలని సూచించారు. బాధ్య తాయుతంగా వ్యవహరించి సమస్య లకు వేగవంతమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు. ఈ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో మొత్తం 85 వినతులు అందినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వీటిలో ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పింఛన్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, భూమికి సంబంధించిన సమస్యలపైనే అధికంగా వినతులు నమోదయ్యాయని వెల్లడించారు. అందిన అర్జీలను వెంటనే సంబంధి త శాఖలకు పంపించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీ ఓ స్రవంతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రతనే లక్ష్యంగా ఆర్టీసీ బస్సుల్లో సిసిటీవీ కెమెరాల ఏర్పాటు

**"బస్సులో భరోసా" కార్యక్ర మం ప్రారంభం**

**175 బస్సుల్లో, 175 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు**

**జిల్లా చరిత్రలోనే మొట్ట మొద టిసారిగా బస్సుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు**








**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** ప్రయాణికుల భద్రతను మరింత బలోపేతం చేయాలనేల క్ష్యంతో ఆదిలాబాద్ జిల్లా పో లీసు యంత్రాంగం ఆధ్వర్యం లో వినూత్న చర్యలు చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా "బ స్సులో భరోసా" కార్యక్రమం కింద జిల్లా లో నడుస్తున్న ఆర్టీసీ బస్సులన్నింటిలో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ తదితర అన్ని రకాల బస్సుల్లో మొత్తం 175 సీసీటీవీ కెమెరాలను అమర్చడం ద్వారా ప్రయాణికుల భద్రతకు మరింత భరోసా కల్పించారు. ఈ కెమెరాల ద్వారా బస్సుల లో జరిగే దొంగతనాలు, మహిళలపై వేధింపులు, ఇతర నేరాలను త క్షణమే గుర్తించి అరికట్టే అవకాశం కలుగుతుంది. ఈ చర్యలు "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా అమలు చేయబ డుతూ, ప్రజల్లో భద్రతపైన మ్మకాన్ని పెంపొందించడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఉన్నాయి. సీసీటీవీ వ్యవ స్థ ద్వారా ప్రతి బస్సులో జరిగే కార్యకలాపా లపై పర్యవేక్షణ ఉండటంతో, నేరాలకు పాల్పడే వ్యక్తులు భయపడే అవకాశం ఉంది. ఈ కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్ర పోలీసు ప్రధాన అధికారి (డీజిపి) బి. శివధ ర్ రెడ్డి ప్రారంభించారు. జిల్లాలో మొట్ట మొ దటిసారిగా ఈ విధమైన ఆధునిక భద్రతా వ్యవస్థను అమలు చేయడం విశేషం. జిల్లా పోలీసు శాఖ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేసేందుకు కట్టుబడి ఉందని, ప్రయాణికులు కూడా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలను వెంటనే పో లీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర పి అండ్ ఎల్ ఐజి గజరావ్ భూపాల్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపి ఎస్ రాహుల్ కాంత్, ఆదిలా బాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ లాభ పథ కం(ఎన్ ఎఫ్ బీ ఎస్) అమలు మరింత పటిష్టం

**దరఖాస్తుల ఆహ్వానం**
**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** జిల్లాలో జాతీ య కుటుంబ లాభ పథకం అమలును మ రింత పటిష్టం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నేషనల్ సోషల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ (ఎన్ ఎస్ ఏపి) లో భాగంగా అమలవుతున్న ఈ పథకం ద్వారా, పేద కుటుంబానికి చెందిన కుటుంబ యజమాని సహజంగా లేదా ఇతర కారణాల వల్ల మర ణించినట్లయితే, ఆ కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సహాయం అందించబడుతుంది అని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ సమీపంలోని మీ-సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకం అమలులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో దరఖాస్తులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పట్టణ ప్రాంతాల్లో దరఖాస్తులను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షిస్తారని తెలిపారు. ఇప్పటికే అర్హులైన పలువురికి నిధుల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. జిల్లా లోని అర్హులైన లబ్ది దారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆ యన కోరారు.

## నిఘానేత్రంలో ఆదిలాబాద్ జిల్లా

**490 నూతన సీసీటీవీ కెమె రాల ప్రారంభం**
**తెలంగాణ రాష్ట్ర డిజిపి శివ ధర్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నేరాలు జరగకుండా జరిగిన నేరాలు ఛేదించడానికి పూర్తిగా నిఘా నేత్రంలో రావడానికి దాదాపు ఆదిలాబాద్ పట్టణం లో నూతనంగా, అదనంగా 207 సిసిటీవీ కెమెరాలు, జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాలలో, గ్రామాలలో నూతనంగా 283 సీసీటీవీ కెమె రాలను సోమవారం రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి స్థానిక పట్టణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ప్రారంభించా రు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 700 సిసి టీవీ కెమెరాలతో పర్యవేక్షణ కొనసాగుతుంది. నేరాలని యంత్రణలో సీసీటీవీ కెమె రాల పాత్ర కీలకంగా ఉంటూ, ఒక కెమెరా 100 మంది పోలీసు సిబ్బందితో సమానంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రజలు, వ్యాపార సంస్థలు, తమ గ్రామాలలో పట్టణాలలో వీధులలో స్వ చ్ఛందంగా ప్రతి ఒక్క రూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసు కునే విధంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. నేరస్తులు సీసీటీవీ కెమెరాలు ఉన్న ప్రదేశాలలో నేరాలను చేయడానికి భయ పడతారని తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద నేరాల నియంత్రణ 24 గంటలు క్రమం తప్ప కుండా జరుగుతూ ఉంటుందని, నేరాలనుని యంత్రించేందు కు నిష్ణాతులైన పోలీసు సిబ్బంది అనుక్షణం పర్యవేక్షిస్తూ ఉంటారని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేం దర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని అలవర్చుకోవాలి









సైబర్ నేరాల పట్ల అప్రమత్త తతో వ్యవహరించాలి

తెలంగాణ రాష్ట్ర డిజిపి శివ ధర్ రెడ్డి

ఆపరేషన్ జ్వాలా ముగింపు కార్యక్రమంలో కరాటే ప్రదర్శ ననిచ్చిన బాలికలు

ఖాకీ కిడ్స్ విద్యార్థులకు బ్యాచ్ అందజేత

మైనర్ డ్రైవింగ్ చేయకుండా పర్యవేక్షించాలని తల్లి దండ్రు లకు సూచన

ట్రాఫిక్ నియమాలను బోధిం చేలా ట్రాఫిక్ పార్క్ ప్రారంభం

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** సోమవారం స్థానిక పోలీసు ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో వచ్చిన రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఆపరేషన్ జ్వాలా ముగింపు, ఖాకీ కిడ్స్, వాహనాలు నడిపి న మైనర్లకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ కార్యక్ర మాలలో ముఖ్య అతిథిగా పా ల్గొన్నారు. మొదట గా జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరంలో ఆడపిల్లలకు ధైర్యం, ఆ త్మస్థైర్యాన్ని పెంపొందించేం దుకు ప్రారంభించబడిన కా ర్యక్రమం “ఆపరేషన్ జ్వాలా”. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యా ప్తంగా 135 పాఠశాలల్లో గల 10 వేల మంది విద్యార్థినీ, ఆ డపిల్లల కు కరాటే శిక్షణను అందించారు. ఎలాంటి కష్ట పరిస్థితుల్లోనైనా ఎదుర్కొనే విధంగా ధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఖాకీ కిడ్స్ పేరుతో ప్రారంభించిన కార్యక్రమాన్ని విద్యా ర్థులతో ట్రాఫిక్ నియమ నిబంధనలపై, సైబర్ క్రైమ్ నేరాలను జరగకుండా అరిక ట్టేందుకు ఇప్పటివరకు ఆది లాబాద్ జిల్లా వ్యాప్తంగా 190 పాఠశాలల్లో 15 వేల మంది వి ద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు. దీంతో జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను, సైబర్ నేరాలను తగ్గించేందుకు జిల్లా పోలీస్ శాఖ చేస్తున్న వినూత్న ప్రయత్నం అని ఈ సందర్భంగా రాష్ట్ర డి జిపి శివధర్ రెడ్డి అన్నారు

**మైనర్ డ్రైవింగ్ పై కౌన్సిలింగ్**

“అరైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా మైనర్ డ్రైవింగ్ చేసిన వారిని, వారి తల్లిదండ్రుల తో కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారిని ఉద్దేశించి మా ట్లాడారు, మైనర్ డ్రైవింగ్ చే యడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, తల్లిదండ్రులు ఎ ట్టి పరిస్థితుల్లోనూ పిల్లలకు సరైన వయస్సు వచ్చేంతవరకు వాహనాలను ఇవ్వవద్దని సూ చించారు. వయస్సురాక ముందే వాహనాల నడపడం వల్ల పిల్లలు ప్రమాదాలకు గురవుతూ ఇతరులను సైతం ప్ర మాదాలకు గురి చేసే అవ కా శాలు ఉంటాయని, ఎట్టి పరిస్థి తుల్లోనూ మైనర్ డ్రైవింగ్ చే యనీయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది మైనర్ డ్రైవింగ్ చేసిన వారు వారి తల్లిదండ్రులు పా ల్గొన్నారు.

**ట్రాఫిక్ పార్క్ ప్రారంభం**

విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ ని యమ నిబంధనలు నేర్చుకునేలా అణువుగా ఉండేందుకు జిల్లాలో మొట్టమొదటిసారిగా ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పార్కు ను రాష్ట్ర డిజిపి బి శివధర్ రె డ్డి ప్రారంభించారు. విద్యార్థినీ, విద్యార్థులకు రోడ్డుపై ప్రయా ణించే సమయంలో చేయవల సిన విధులు, సూచిక బోర్డుల వివరణ, రోడ్డుపై ప్రయాణించే టప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై సవివరంగా వివరించే విధంగా పార్కును రూపొం దించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి అండ్ ఎల్ ఐజి గ జ రావ్ భూపాల్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదన పు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిజిపి శివ ధర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పాయల



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ సోమవారం ఆదిలాబాద్ లో తెలంగాణ రాష్ట్ర డీ జీపీ శివధర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పు ష్పగుచ్ఛం అందజేసి సాదరంగా అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఆదిలాబా ద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ కూడా పాల్గొన్నారు. జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మా ట్లాడుతూ జిల్లా అభివృద్ధి, ప్ర జల భద్రతకు పోలీస్ శాఖ తీ సుకుంటున్న చర్యలను అభి నందించారు. జిల్లా ప్రజల భద్రత కోసం పోలీసులు మరింత సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదాలను అరికట్టడ మే ప్రధాన లక్ష్యం, రోడ్డు భద్రత, గంజాయి నిర్మూలనపై తీర్మానాలు




**సోన్ , ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ సర్పంచ్ ల తీర్మానాలతో రోడ్డు ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని సోన్ ఎస్సై గోపి అన్నారు. సోమవారం సోన్ మండల న్యూ వెల్మల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గల సర్పంచులు సుమారు 50 మంది రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఎస్సై గోపి మాట్లాడుతూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.రాష్ట్ర డిజిపి ఆలోచనతో ప్రారంభమైన “అరైవ్ అలైవ్” కార్యక్రమం ద్వారా ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎస్పీ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ క్లబ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో స ర్పంచులు తీర్మానాలు చేసి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిం చడం, ట్రాఫిక్ నిబంధనలు పా టించడం, మత్తు పదార్థాల వినియోగాన్ని నివారించడం వంటి అంశాలపై ప్రజలకు చై తన్యం కల్పించాలని సూచించారు. మాద కద్రవ్యాలకు దూరంగా ఉంటామని తీర్మానాలు చేశారు.గ్రామాలలో ప్రమాదాల కు గురయ్యే ప్రదేశాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం లో రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులు కీలక పాత్ర పోషించాలని అన్నారు.రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యు లకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అంద జేయబడగా, ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం తగ్గించేం దుకు ప్రథమ చికిత్స అందించడంపై శిక్షణ ఇచ్చారు. అలాగే నిష్ణాతులైన వైద్యులచే సీపీ ఆర్ శిక్షణ కూడా నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో న్యూ వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్, ఆయా గ్రామాల సర్పంచులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

ప్రిన్సిపాల్ టీ ప్రతాప్ సింగ్



**ఉట్నూర్, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి )** ఉట్నూర్ లోని కేబీ కాంప్లెక్స్ లోగల పీఎంఆర్సీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 15 16 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టీ ప్రతాప్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జాతీయస్థాయిలో సదస్సు నిర్వహించడం మొదటిసారిగాని గుర్తు చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి, పున నిర్మాణం, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పర్యావరణ సృష్టిరత తదితర అంశాలపై ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సదస్సుకు ద్రవిడియన్, ఇందిరాగాంధీ జాతీయ విశ్వవిద్యాలయాల కు సంబంధించిన ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లు, రీసెర్చ్ అభ్యర్థులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. .దీనితో పాటుగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అసిస్టెంట్ ప్రొఫెసర్లు అసోసియేటెడ్ ప్రొఫెసర్లు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో జాతీయస్థాయిలో ప్రోగ్రాం నిర్వహించడం మొదటిసారి అని ఈ ప్రోగ్రాం కి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్, ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ,జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటిడిఏ పిఓ యువరాజ్ మార్మాట్ తోపాటు ఇతర ప్రముఖులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ రెండు రోజులు జరిగే జాతీయస్థాయి సదస్సుకు సకాలంలో అభ్యర్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోలాం ఆదివాసీ గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

పూసం సచిన్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**ఉట్నూర్, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి )** ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా లోని కోలాం పి వి టి జి ఆదివాసీ గ్రామాలసమస్యలుపరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట సోమవారం ఆదివాసీలతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ..**
సాత్నాల ఆదిలాబాద్ బేల, మండలాల 9 గ్రామాల (సదల్ పూర్, దుబ్బగూడ, జున్నపని,జంగు గూడా, చిన్నూగూడ, సుందరగిరి, మామిడి కోరి, దత్తగూడ ఆదివాసీలు కోలాం ఆదివాసులు అత్యంత వెనుకబడి ఉన్నారని. అనేక తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటూ ఉన్నారని. ఈ సమస్యలపై అనేకసార్లు అధికారులకు ప్రజాప్రతినిధు లకు విన్నవించుకున్న లాభం లేకుండా ఉన్నది కనీస మౌలిక సమస్యలు కూడా ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎన్ని నిధులైన కానీ సమస్యల వీరికి లేకుండా చూస్తామని పాలకులు చెబుతున్నారు న్యాయం చేయటం లేదని ఆయన విమర్శించారు. మేము ఆదివాసీ గిరిజన సంఘంగా చేసిన గ్రామాల సర్వేలో అనేక సమస్యలు గుర్తించాము ఈ సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తున్నాం పరిష్కరి స్తారని ఆశిస్తున్నాం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి అలాగే గతంలో పుణ్యభూమి కంటే తక్కువ భూమికి పట్టాలిచ్చారు వాటిని సరిచేసి ఇవ్వాలి విరాసత్ పట్టాల సమస్య తీవ్రంగా ఉంది పరిష్కరించాలి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,కోలాం ఆదివాసీలకు అంతో దయ రేషన్ కార్డులు ఇవ్వాలి ఆదివాసీలందరికీ అంతోదయకార్డులు ఇవ్వాలని, ఆదివాసి గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలి మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాల్లో తక్షణమే యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి వేల మండలం సదల్పూర్ గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది పరిష్కరి




చాలని,జంగుగూడ గ్రామం వరద ముంపు నుండి కోలామాదివాసుల కు కాపాడేందుకు ఒకవైపు గోడ బ్రిడ్జి కట్టాలని,సోలార్ మోటార్స్ బోర్వెల్స్ ద్వారా ఆదివాసీల భూములకు సాగునీటి సౌకర్యం కల్పించాలి, ఆదివాసి యువకులకు ఉపాధి కల్పించి వలసలను ఆపాలి ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాలు ఇవ్వడం ఐటీడీఏ నుంచి ఆర్థిక రుణాలు ఇవ్వడం స్కిల్స్ పెంచే శిక్షణ ఇవ్వడం కోలాం వారికి తడకలు గుల్లలు బొంగు సరఫరా మార్కెట్ సౌకర్యం కల్పించాలివతందారుల (భూస్వాముల )భూములు సాగు చేస్తున్న ఆదివాసీలకు పట్టాలి ఇవ్వాలి వ్యవసాయ రుణాలను బ్యాంకులకు నుండి ఇప్పించాలి దళారుల వడ్డీ వ్యాపారం నుండి ఆదివాసులను కాపాడాలి పింఛన్లు రేషన్ కార్డులు అందించాలి కరెంటు సీసీ రోడ్లు నాలి సౌకర్యం కల్పించాలివ్యవసాయ భూములను చదును చేయించాలి ఆదివాసులకుఎడ్లబండ్లసౌకర్యంకల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మెరుగైన విద్య వైద్యం అందించాలి రక్తహీనత నుండి రక్షించాలి ఉపాధి కూలీలైన ఆదివాసీ మహిళలకు 2500రుపాయలు కూలీలకు 12000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ హామీని అమలు చేయాలని,ఫారెస్ట్ అధికారుల వేధింపులను అభివృద్ధి పనులను అడ్డుకునేదాన్ని ఆపాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లంకా, రాఘవులు జిల్లా నాయకులు కొట్నాక్ సక్కుస్వామి,రామన్న,ఆత్రం రాము, టెకం లక్ష్మణ్, మడవి భీంరావు, పెందూర్ గోవింద్, ఆత్రం అయ్యు బాయి, కొలం గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ తర్వాత మండలంలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

గులాబీ గూటికి చేరిన కాంగ్రె స్, బీజేపీ సీనియర్ నాయకు లు
ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ లోకి ఆహ్వానం

**బజార్ హత్నూర్, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి)**బజార్ హత్నూర్ మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి, బిజె పి కి బిగ్ షాక్ తగిలింది.ఎన్నో ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రి యా శీలకంగా మండలంలో పార్టీ బలోపేతానికి కష్టపడ్డ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బీఆర్ఎస్ లోకి ఆహ్వా నించి గులాబీ కండువా కప్పారు. బిఆర్ ఎస్ పార్టీ లో చేరిన వారిలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన సీనియర్ నాయ కులు బజార్ హత్నూర్ గ్రామ మున్నూరు కాపు మాజీ అధ్య క్షులు కొత్త సర్పయ్య, మాజీ వార్డు మెంబెర్ జెన్నేపల్లి రమేష్, గద్దల గజేందర్, హన్మంతు, గోసుల శేఖర్, యోగే ష్, భగత్ సంతోష్, రాజు, ఎల్ల య్య ఉన్నా





రు.ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడు తూ ప్రభుత్వం రాక ముందు అడ్డగోలు హామీలు ఇచ్చిందని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఊరు మండలం బాగుపడు తుందని అనుకున్నాం కానీ, కేవలం కాంగ్రెస్ అధిష్టానం మాత్రమే బాగు పడుతుందని పేదలు నష్టపోతున్నారని బాధతో ఈరోజు రాష్ట్రాన్ని సాధించిన పార్టీలో చేరమన్నారు. ముఖ్యమంత్రి మా మండలానికి వస్తే మండలానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తారని ఆశించాం, కానీ సభ జరిగిన పిప్రి గ్రామ పేరును కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించక పోవడం మమ్మల్ని ఆశ్చర్యానికి గురిచే సిందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ తల్లి దగ్గర ఎంత క్షేమంగా ఉంటుందో, తెచ్చిన తెలంగాణ కేసీ ఆర్ చేతిలో అంతే క్షేమంగా ఉం టుందని అన్నారు. కాంగ్రెస్ పా ర్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం కుక్కలు చించిన ఇస్తారాకు లాగా మారిందన్నారు. ము ఖ్యమంత్రి దత్తత జిల్లా ఆది లాబాద్, ఉప ముఖ్యమంత్రి దత్తత గ్రామం పిప్రి వీటినే అ భివృద్ధి చేయలేని వారు రాష్ట్రాన్ని ఏం బాగుచేస్తారని ప్రశ్నించారు.ఈ కార్యక్ర మంలో స్థానిక సర్పంచ్ సాయన్న,ఉప సర్పంచ్ కొంగర్ల రాజన్న, బొర్ర రాజు, చట్ల వినీల్, కేసు సకేశ్, బత్తిని మురళి కృష్ణ, తడక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఐశ్వర్య మొక్కజొన్న సాగుపై రైతులకు అవగాహన సదస్సు




**నేరడిగొండ, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామంలో సోమవారం నుజివీడు సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో 'ఐశ్వర్య' రకం మొక్కజొన్న పంటపై రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు మాకెడి పోశెట్టి తన పొలంలో సాగు చేసిన ఈ పంటను స్థానిక రైతులు ఆసక్తిగా పరిశీలించారు.ఈ సందర్భంగా కంపెనీ సేల్స్ మేనేజర్ మహేందర్ మాట్లాడుతూ.. ఐశ్వర్య రకం మొక్కజొన్న ఇతర హైబ్రిడ్ రకాల కంటే మెరుగైన దిగుబడిని ఇస్తుందని తెలిపారు. ఈ రకం గింజలు ఆకర్షణీయమైన నారింజ రంగులో ఉండి, కంకి చివరి వరకు నిండుగా ఉంటాయని వివరించారు. గింజ బరువు ఎక్కువగా ఉండటం వల్ల రైతులకు మంచి తూకం వస్తుందని, తద్వారా అధిక ఆదాయం సమకూరుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ రకానికి చీడపీడలు, తెగుళ్లను తట్టుకునే శక్తి అధికమని ఆయన తెలిపారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలనుకునే రైతులకు ఐశ్వర్య రకం ఉత్తమమని సూచించారు. ఈ కార్యక్రమంలో నుజివీడు సీడ్స్ ప్రతినిధులు, మండల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ లో ఇంటెలిజెన్స్ భవనాలు ప్రారంభించిన రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పోలీసు ఇంటలిజెన్స్ భవణా లు నిర్మించారు. ఆదిలాబాద్ పట్టణంలోని మావలలో ఈ ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ కు చెందిన మూడు డిఎస్పి, సిఐ, ఎస్ఐ క్వార్టర్స్ లను నిర్మించా రు. వీటిని సోమవారం రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి పోలీసు అధికారుల సమక్షంలో లాంచ నంగా పూజా కార్యక్రమాలుని ర్వహించి ప్రారంభించారు.

## పరామర్శ



**ఖానాపూర్ ఏప్రి ల్ 13( ప్రజా జ్యోతి)** ఖానా పూర్ పట్టణం లోని శివాజీ నగర్ కు చెందిన మాదిరే శ్రీకాంత్ కానిస్టేబుల్ తండ్రి మదిరే పెద్ద పెద్దులు ఇటీవల మృతి చెందారు నాలం శ్రీనివాస్ మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు పాకాల రాంచందర్. బాన్సపల్లి రమణ రెడ్డి పాక్స్ చైర్మన్ రాజేశ్వర్ రావుమాజీ సర్పంచ్ అడెల్లి ఉప్పు సాగర్ మిరియాల శ్రీధర్ లు పరమర్శించారు శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు

# సర్పంచుల తీర్మానాలతో ప్రమాదాల నివారణ సాధ్యం



రాష్ట్ర డిజిపి శివ ధర్ రెడ్డి





**36 గ్రామ పంచాయతీలు రోడ్డు భద్రత, గంజాయి నిర్మూ లనపై తీర్మానాలు**

**రోడ్డు ప్రమాదాలను అరికట్టడ మే ప్రధాన లక్ష్యం**

**జిల్లా వ్యాప్తంగా సర్పంచులు, రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులతో ప్ర త్యేక సమావేశం**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)**గ్రామపంచాయతీ సర్పంచ్‌ల తీర్మానాలతో రోడ్డు ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. సోమ వారం గుడిహ త్నూర్ మండల కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హా ల్‌లో జిల్లా వ్యాప్తంగా గల స ర్పంచులు సుమారు 500 మంది రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించా రు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర డిజిపి బి. శివ ధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర డిజిపి ఆలోచనతో ప్రారంభమైన "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎస్పీ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ క్లబ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గ్రామ స్థాయిలో స ర్పంచులు తీర్మానాలు చేసి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పా టించడం, మత్తు పదార్థాల వినియోగాన్ని నివారించడం వంటి అంశాలపై ప్రజలకు చై తన్యం కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 36 గ్రామపంచాయతీలు స్వచ్ఛం దంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని, మాద కద్రవ్యాలకు దూరంగా ఉంటామని తీర్మానాలు చేసి ప్రత్రుల ను రాష్ట్ర డిజిపి కి అందజేశారు. గ్రామాలలో ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడంలో రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులు కీలక పాత్ర పోషించాలని అన్నారు.రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యు లకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అంద జేయబడగా, ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం తగ్గించేం దుకు ప్రధమ చికిత్స అందించ డంపై శిక్షణ ఇచ్చారు. అలాగే నిష్ణాతులైన వైద్యులచే సీపీ ఆర్ శిక్షణ కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని 36 గ్రామపంచా యతీల సర్పంచులు రోడ్డు భద్రతాని యమా లను కచ్చితంగా అమలు చేస్తామని తీర్మానా లు చేసి, వాటి ప్రతులను రాష్ట్ర డిజిపికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కల ెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్, అదనపు ఎస్పీ బి సు రేందర్ రావు, పరి పాలన అదనపు ఎస్పి పి మౌనిక, ఆదిలాబా ద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి







ప్రమాదాలను నివారించాలి - ప్రాణ నష్టాన్ని తగ్గించాలి

**"అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ 2.0" కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర డిజిపి**

**జిల్లా వ్యాప్తంగా పథకంలో నమోదు చేసుకున్న 5000 ఆటోలు**

**500 ఆటో డ్రైవర్ల తో ప్రత్యేక సమావేశం**

**తెలంగాణ రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఐపీఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమా దాలను, ప్రమాదాలలో మర ణాలను తగ్గించేందుకు రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఆలోచ న మేరకు ప్రారంభమైన నూత న కార్యక్రమం "అరైవ్ అలై వ్".ఇందులో భాగంగానే ఆది లాబాద్ జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ని ర్వహిస్తూ ప్రజలలో రోడ్డు ప్ర మాదాలపై, వారు చేసే నిర్ల క్ష్యాలను, రోడ్డు భద్రత నియమాలను తెలియజేస్తూ ప్రజల ను చైతన్య పరుస్తూ, ప్రమాదా లను అరికట్టడం, నివారించడం జరుగుతుంది. జిల్లాలో మొట్టమొదటిసారిగా ఆటో డ్రైవర్లకు "అభయమై టాక్సీ ఇస్ సేఫ్" అనే కార్యక్రమాన్ని గత సంవత్సరం ప్రారంభించ గా, సోమవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి చే "అభయ మై టాక్సీ ఇస్ సే ఫ్ 2.0" అనే కార్యక్రమం ప్రా రంభించారు. దీని ప్రధాన లక్ష్యం ప్రయాణికుల, ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణ, భద్రత. ఈ పథకంలో భాగంగా ఆటో డ్రైవర్ల కు, యజమాను లకు రిజిస్ట్రేషన్ చేసుకోవడం తో, ఆటోలలో ముందు భాగం లో వెనుక భాగంలో క్యూఆర్ కోడ్, జిల్లాలో ఆటోకు కేటాయించిన ప్రత్యేక గుర్తింపు నంబర్ కనబడే విధంగా అతి కించడం. రిజిస్ట్రేషన్ చేసుకు న్న 350 రూపాయలతో ఒక లక్ష రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం, ఆటో లోపలి భాగంలో ప్రయా ణికులకు ఆటో నడిపే వ్యక్తి పూర్తి వివరాలు, ఒక క్యూఆర్ కోడ్ కనపడే విధంగా ఏర్పా టు చేశారు. అత్యవసర సమయంలో మహిళలు, ప్రయాణి కులు క్యూఆర్ కోడ్ ద్వారా పో లీసు సహాయాన్ని పొందవ చ్చు. ప్రయాణికులను, మహిళలను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడం కోసం ఈ నూతన కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించారు. మొదటి విడతలో జిల్లాలో 3600 ఆ టోలు నమోదు చేసుకోగా, రెం డవ విడతలో 2000 వరకు ఆటోలు నమోదు చేసుకోవడం జరిగిందని, సోమ వారం రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న 500 ఆటోలకు సంబంధిత గు ర్తింపు పత్రాలను, స్టిక్కర్లను అందజేశారు. రోడ్డు భద్రతా ని యమాలు పాటించాలని తప్పకుండా ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని తెలిపా రు. యూనిఫామ్ వల్ల గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఆటో లలో అధిక మొత్తంలో ప్యాసింజర్లను ప్రయాణించ కుండా పర్యవేక్షించాలని అన్నారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, వా హనాలను నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని తెలి పారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్ర ధాన లక్ష్యంగా వారం రోజుల పాటు "అరైవ్ అలైవ్" ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి అండ్ ఎల్ ఐజి గజరావ్ భూపాల్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీబి సురేందర్ రావు, పరి పాలన అదనపు ఎస్పి పి మౌనిక, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**ఐటీడీఏ పరిపాలన అధికారి దామోదర స్వామి**



**ఉట్నూర్, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి )**ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి లో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ ఏవో దామోదర్ స్వామి అన్నారు. సోమవారం కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.కేరెమెరి మండలం సంఘవి గ్రామానికి చెందిన మాడవి రాంబాయి తనకి రైతు భరోసా మంజూరు కల్పించామని, ఉట్నూర్ మండలం వేణు నగర్ గ్రామానికి చెందిన రాథోడ్ సుభాష్ తనకి ఇందిరమ్మ ఇల్లు కొరకు అర్జీ కోరారు.మంచిర్యాల మండలం మంచిర్యాల గ్రామానికి చెందిన ఆత్రం రవికిరణ్ తనకి బిసినెస్ లోన్ మంజూరు కల్పించామని అర్జీ కోరారు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇళు రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మం జూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధిం చిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ యార్డుల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం.**



**సారంగాపూర్, ఏప్రిల్ 13,ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. కనీస మద్దతు ధర క్వింటాల్ కి రూ. 2400/- ఉందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పంటలను అమ్మకానికి వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులని అన్ని విధాల ఇబ్బందులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. అకాల వర్షాలు, ఈదురు గాలులతో ఒక వైపు చేతికొచ్చిన పంట నష్టం వాటిల్లితే, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేసి, ఈ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. పంట నాణ్యతను పక్కనపెట్టి అన్ని రకాల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,ఉప సర్పంచ్ అయిరా కృష్ణ రెడ్డి, తిరుమల చారి,జిల్లా, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు ఉన్నత స్థానాలకు ఎదగాలి

**యువత ఉన్నత లక్ష్యాలను ఛేదించేందుకు అధునాతన లైబ్రరీ ప్రారంభం**
**ఆదివాసీలతో మమేకమై సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర డిజిపి, పోలీసు అధికారులు**
**పోటీ పరీక్షలకు దీటుగా 350 పుస్తకాలతో లైబ్రరీ ప్రారంభం ఆదివాసీలతో పోలీసు మీ కోసం కార్యక్రమం**
**ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి రోడ్డు ప్రమాదాల ను నివారించాలి**
**రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని గ్రామస్తుల తీర్మానం**








**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రూరల్ మండలం చించు ఘాట్ గ్రామంలో ఆదివాసీలతో ప్రత్యేక కార్యక్ర మాన్ని జిల్లా పోలీసు శాఖ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొ ని కార్యక్రమాన్ని విజయవం తం చేశారు. ముఖ్యంగా ఆది వాసి యువత ఉన్నత భవి ష్యత్తును సాధించాలని, వారికి ప్రస్తుత సమాజంలో పోటీ పరీక్షలలో ఉన్నటువంటి పుస్త కాలతో అధునాతన లైబ్రరీని ప్రారంభించారు. మొదటగా సాంప్రదాయ డప్పు, వాయి ద్యాల నడుమ రాష్ట్ర డిజిపి ని, పోలీసు అధికారులకు ఘ నంగా స్వాగతం పలికిన ఆది వాసీలు, కులదైవం వద్ద ప్రత్యే క పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. తదుపరి లైబ్రరీని ప్రారంభించిన రాష్ట్ర డిజిపి యువత అన్ని రకాల రంగాలలో అభివృద్ధి చెంది తమ గ్రా మాలకు, జిల్లాకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ లై బ్రరీ లో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న పోటీ పరీక్షలైన డీఎస్సీ, టీటిసి, ఎస్ ఎస్ బి, ఆర్ఆర్బి, గ్రూప్స్, జనరల్ నాలెడ్జ్, అకాడమీ పుస్తకాలను ఉంచారు. యువ త ఈ సదవకాశాన్ని ఉపయో గించుకొని ఉన్నత స్థానాలకు చేరాలని, ఉన్నత లక్ష్యాల ను చేదించాలని ఆకాంక్షించారు. అదేవిధం గా "పోలీసు మీకో సం" కార్యక్రమాన్ని నిర్వహించి పోలీసు శాఖ ఆదివాసీలకు అన్ని రకాల సహాయ సహకా రాలు అంది స్తూ ఉంటుందని హామీ ఇచ్చారు. సామూ హిక భోజన కార్యక్రమంలో పాల్గొని ఆదివా సీలతో మమేకమ య్యారు. ముఖ్యంగా ప్రతి ఒ క్కరు పోలీసుల మీకోసం కార్యక్రమం లో భాగంగా వారం రోజులపాటు నిర్వహిం చబడు తున్న "అరైవ్ అలైవ్" కార్యక్ర మాన్ని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, బైక్ పై ప్రయాణించి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా వ్యవహరించాలని తెలిపారు. ఆదివాసీలకు ప్రత్యేకంగా హె ల్మెట్లను పంపిణీ చేసి ప్రతి ఒ క్కరు హెల్మెట్ ధరించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, డ్రైవింగ్ చేసేట ప్పుడు సీట్ బెల్ట్ ధరించాలి అని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామస్తులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని, హెల్మెట్ లేనిదే వాహనాలు న డపమని, తీర్మానాన్ని చేసి తీ ర్మాన ప్రతిని రాష్ట్ర డిజిపి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎ స్ రాహుల్ కాంత్, ఆదిలాబా ద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది, ఆదివాసి పెద్ద లు, సార్ మేడిలు, జిల్లా మే డి, తదితరులు పాల్గొన్నారు.

# సోన్ మండలంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం




**సోన్, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని అంగడి బజార్ లో హిందూ సమ్మేళన కమిటీ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ హరాచారి నారాయణ స్వామీజీ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన మరియు భరతమాత పూజ కార్యక్రమం చేసి సామూహికంగా వందేమాతర గేయం ఆలపించడం జరిగింది. అదేవిధంగా మహిళల ద్వారా సామూహిక కుంకుమార్చన జరిగింది. స్వామీజీ మాట్లాడుతూ కులవ్యవస్థ హిందూ సమాజాన్ని బలహీనపరుస్తుందని ఏకీకృత హిందూ సమాజం కోసం కులభేదాలు తొలగిపోవాలని హిందువులం దరూ సంఘటితంగా ఉండాలని హిందూ ధర్మం సంస్కృతి మరియు సాంప్రదాయాలను బలమైన హిందూ సమాజాన్ని భావితరాలకు అందించాలని కోరారు. ఆర్.యస్.యస్ ఇందూర్ విభాగ్ సహ కార్యవాహ వరంగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్.ఎస్. ఎస్ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళనాలు జరుగుతున్నాయని కొనియాడారు లవ్ జిహాదులు అత్యాచారాలు హిందువులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. తల్లిదండ్రులకు హిందూ ధర్మానికి చెడ్డ పేరు తీసుకువస్తున్నారు. ఈ తీరు మారాలి మన కుటుంబ వ్యవస్థ బలపడాలి అందుకే సమాజంలో పంచ పరివర్తన (సామాజిక సమరసత కుటుంబ ప్రబోధన్ పర్యావరణ పరిరక్షణ స్వదేశీ జీవనశైలి మరియు పౌరవిధులు) వంటి అంశాల ద్వారా ఆరోగ్యకరమైన సంస్కారవంతమైన సమాజ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పలు పాఠశాలల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షులు దాసరి చిన్న రాజేశ్వర్, ఉపాధ్యక్షులు ముత్యం, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, కోశాధికారి బాలు, గోపి ఆర్.యస్.యస్ జిల్లా శారీరక్ ప్రముఖ్ రాంపూర్ హన్మాండ్లు, ఖండ కార్యవాహ ఆకారపు చిన్నయ్య, యూత్ సభ్యులు, అన్ని గ్రామాల మహిళలు యువకులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



**బోథ్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**బోథ్ మండల కేంద్రానికి చెందిన మీర్ ఇర్షద్ అలీ అనే యువకుడు మండలంలోనివెంకటేశ్వర మందిర సమీపంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మీర్ ఇర్షాద్ అలీ మాట్లాడుతూ ఎండలు తీవ్రమవుతున్న క్రమంలో తనవంతుగా ప్రయాణీకుల దాహార్తిని తీర్చడానికి మరో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ఇదివరకే మండల కేంద్రంలో ఏర్పాటుచేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నట్లుగా పేర్కొన్నారు. ముఖ్యంగా మందిరానికి వచ్చిపోయే భక్తుల సౌకర్యార్థమే కాకుండా వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. చలివేంద్రాలను ఏర్పాటు చేయడం పట్ల మండల ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు.

## ఆర్థిక సాయం అందజేత



**బజార్హత్నూర్ ఏప్రిల్ 13,( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని సాలెగూడ,టెంబి గ్రామపంచాయతి బజాహత్నూర్ మండలంలోని ఆత్రం శేకుబాయి దిగంబార్ వరుడు ఛీ " ఆత్రం ప్రవీణ్ ఊరు గ్రామ పటేల్, దేవరి, మహాజన్లు మరియు గ్రామస్తులు, అందరు కలిసి, మన గ్రామనికి చెందిన వరుడు పెళ్లికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలవాలని గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు కట్నం కానుకలు నిషేధిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. గ్రాములో మొత్తం కలిపి 47కుటుంబాలు కలవు. ప్రతి కుటుంబానికి రూపాయలు 200/-చొప్పున జామచేసి ప్రతీ సంవత్సరం ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది. గ్రామ ప్రజలు ఆర్థిక సహాయం కిందా వరుడు కి తేది 12/04/2026. దినము సోమవారం రోజున రూపాయలు మొత్తం 9420/- అందించారు. ఈ కార్యక్రమంలో సెండ్మీకి సుజాత, గంగాధర్, లఖంపూర్ సర్పంచ్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు .

## ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సీఈఓ గా బి.రవి



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాదు జిల్లా పరిషత్ సిఈఓగా బి.రవి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సం దర్భంగా సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషాను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా శాఖ కార్యకలాపాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు అయ్యేలా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

# ఆదివాసీలకు తాగునీటి సౌకర్యం ఆర్వో ప్లాంట్ ప్రారంభం














**మెగా వైద్య శిబిరంతో సేవలు**

**కలుషిత నీటితో సతమవుతున్న ఆదివాసీలకు ఆర్వో ప్లాం ట్ అందజేత**

**ఉచితంగా 20 కంటి అద్దాల అందజేత**

**యువతకు స్పోర్ట్స్ స్కిట్స్ అందజేత**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)**మారుమూల ఆదివాసి గ్రామాల అభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో ఉట్నూర్ మండలం నర్సాపూర్ (జె) గ్రామంలో రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి చేతుల మీదుగా తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ఘనంగా ప్రారంభిం చారు. ఈ ప్లాంట్ ద్వారా గ్రామంలోని ఆదివాసి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందు బాటులోకి రావడం వల్ల వారి ఆరోగ్య పరిస్థితులు మెరుగు పడే అవకాశం ఉంది. కలిసి తిని కలుషిత నీటితో సతమ తమవుతున్న ఆదివాసీలకు ఆపద్బాంధవుడులా ఆదిలా బాద్ జిల్లా పోలీసులు ఆదుకొని ఆర్ వో ప్లాంట్ ను అందజేశారు. గ్రామంలో నిష్ణాతులైన వైద్యుల బృందం ద్వారా ఉచి త మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 1000 మంది ఆది వాసీలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుని అవసర మైన మందులు ఉచితంగా పొందారు. రక్తపోటు, షుగర్, సాధారణ వ్యాధులు వంటి సమస్యలకు వైద్యులు చికిత్స అందించారు. పోలీసు శాఖ కేవలం శాంతి భద్రతలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అధికారు లు పేర్కొన్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు ప్రాథమిక అవసరాలు అందించడం తమ కర్త వ్యంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ తను ఉద్దేశించి రాష్ట్ర డిజిపి మాట్లాడుతూ, వారు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని ప్రోత్సహించారు. గ్రా మీణ, ఆదివాసి ప్రాంతాల అ భివృద్ధికి విద్యే ప్రధాన సాధనమని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ప్రజలతో మరింత సాన్నిహిత్యం పెంచుకుంటూ, సేవా దృ క్పథంతో ముందుకు సాగుతు న్నదని స్థానిక ప్రజలు అభినందించారు. అందులో భాగంగా నే ఆదివాసీలకు ఉచితంగా 20 కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐ లు, ఎస్సైలు, రిజర్వు సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ నక్సలైట్ల వైద్య అవసరాలకు పూర్తి సహాయం అందిస్తాం





**తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధ ర్ రెడ్డి**

**గతంలో లొంగిపోయిన మాజీ నక్సలైట్లతో**

**రాష్ట్ర డిజిపి ప్రత్యేక సమావేశం**

**ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహణ**

**పునరావాస పథకాలపై చర్చ**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)**గతంలో అజ్ఞాతం వీడి ప్రభు త్వానికి లొంగిపోయిన నక్సలై ట్ల వైద్య అవసరాల కొరకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జి ల్లాలోని ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో గతంలో లొంగిపోయిన మాజీ నక్సలైట్ సభ్యులతో రాష్ట్ర డిజిపి బిశివధర్ రెడ్డి సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డిజిపి మాట్లాడుతూ, హింస మార్గాన్ని విడిచిపెట్టి స మాజంలో కలిసిపోయిన మాజీ నక్సలైట్ సభ్యులు సాధార ణ జీవితం గడుపుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పున రావాస పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. లొంగిపోయిన వారికి గృహ స్థలాలు, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సహాయం, విద్యా సదు పాయాలు వంటి పలు సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, వారికి ఎలాంటి వైద్య సదుపాయం అవసరమైనా పూర్తి సహాయం అందజేస్తామని డిజిపి హామీ ఇచ్చారు. లొంగిపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభు త్వం ద్వారా అందే సంక్షేమ పథకాలు చేరవేసేందుకు పోలీసు శాఖ కృషి చేస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ నక్సలైట్ సభ్యులు తమ అభి ప్రాయాలను వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వ సహకారంతో స్థిరమైన జీవితం గడుపుతు న్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సై లు, రిజర్వు సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి



**బోథ్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**మండలంలోని కనుగుట్ట గ్రామ రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి లో మార్క్ ఫెడ్ అధికారి ప్రేంసింగ్ కి వినతి పత్రం సమర్పించి నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ముఖ్యంగా తమ గ్రామంలో మొక్క జొన్న అధిక సాగు దృశ్య దృష్టిలో ఉంచుకొని కనుగుట్ట గ్రామంలోనే ఏర్పాటు చేయడం మూలంగా రైతులకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మునిగెల రమణ,నవ్వ శ్రీనివాస్, కుమ్మరి మల్లయ్య, బొడ్డు రాజు, ముండాల రాజేందర్,కుమ్మరి సుదర్శన్,నవ్వ గంగయ్య, మునిగెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన అదిలాబాద్ జిల్లా వాసి



**అదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ ఫలితాలు ఆదివారం విడుదల కావడంతో అదిలాబాద్ జిల్లా కేంద్రం టీచర్స్ కాలనీకి చెందిన పుల్లేవార్ స్పందన ఎంపీసీ విభాగంలో 1000కి 982 మార్కులు సాధించి ప్రతిభ కనబడిచింది. స్పందన విద్యాభ్యాసం ఒకటో తరగతి నుంచి మూడో తరగతి వరకు స్వగ్రామం మహారాష్ట్ర పాటన్ లోని ఓ ప్రైవేట్ స్కూల్లో , నాలుగో తరగతి నుంచి పదవ తరగతి వరకు అదిలాబాద్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో విద్యాభ్యాసం జరిగింది. ఇంటర్మీడియట్ హైదరాబాద్ లోని కె.పి.హె.బి ప్రగతి కళాశాలలో చదివింది. ఇదే కళాశాలలో అత్యున్నత ప్రతిభ కనబడిచింది. మన ఆదిలాబాద్ జిల్లా వాసి ఇంతటి మార్కులు సాధించినందుకు వారి తల్లిదండ్రులు రజిత-నందు బంధుమిత్రులు ఎంతో సంతోషంగా స్పందనను అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరాలని వారు కోరుకున్నారు.

## తేజపూర్ ఎస్సీ కాలనీలో తీరిన నీటి కష్టాలు

**-ఎమ్మెల్యే చొరవ పై హర్షం**



**నేరడిగొండ ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. తేజపూర్ గ్రామంలోని ఎస్సీ మాల సంఘం ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని, కోరగానే స్పందించి బోరు బావిని మంజూరు చేశారు. వివరాల్లోకి వెళితే: తేజపూర్ గ్రామ ఎస్సీ కాలనీలో చాలా కాలంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సర్పంచ్ సింగారి వసుంధర నవీన్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా అంబేద్కర్ జయంతి వేడుకల వేళ కాలనీ వాసులకు నీటి ఇబ్బందులు కలగకూడదని ఆమె విజ్ఞప్తి చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, యుద్ధ ప్రాతిపదికన బోరు వేయించి, దానికి మోటార్‌ను కూడా బిగించాలని అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాలతో వెంటనే బోరు పనులు పూర్తి కావడమే కాకుండా, మోటార్ కూడా అందుబాటులోకి రావడంతో కాలనీ వాసుల నీటి కష్టాలు తీరాయి. తమ సమస్యను ఇంత త్వరగా పరిష్కరించినందుకు ఎస్సీ మాల సంఘం సభ్యులు మరియు గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు రావాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు ఆహ్వానంలి



**సోనాల, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** బోథ్ నియోజకవర్గ పరిధిలోని సోనాల మండల కేంద్రంలో రేపు నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావా లని కోరుతూ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆదివారం సోనాల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియు నాయకులు మాట్లాడు తూ.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా ప్రతి ఏటా ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి,ఉప సర్పంచ్ తుల శ్రీకాంత్ దళిత సంఘాల నాయకులు భక్తుల రమేష్ భగత్ ప్రవీణ్, హరీష్, కిరాన్‌లిలి మరియు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మెరిసిన సోనాల ఆణిముత్యం.



**సోనాల మండలం ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి )** నిన్న వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సోనాల మండల కేంద్రానికి చెందిన మల్యాల గోపి కుమార్తె మల్యాల పావని 990 మార్కులతో సత్తా చాటారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, వివిధ సంఘాల నాయకులు పావని ని అభినందించారు.

# అంబేద్కర్ స్ఫూర్తి తో ఉన్నత చదువుల కై మాస్ సంస్థ ఆర్థి క సాయం

**సమాజంలో మార్పు కు ఉపా ధ్యాయుడు నవీన్ కంకణం**

**ఆదిలాబాద్ బ్యూరో,ఏప్రిల్ 13,(ప్రజా జ్యోతి)** బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సేవా స్ఫూర్తి విస్తరణ భారత రాజ్యాంగ నిర్మాత, సా మాజిక న్యాయానికి ప్రతీక అ యిన మహానేత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు, సమానత్వ దృక్పథం మరొకసారి సమాజంలో చర్చకు వ స్తాయి. “విద్య పొందండి, సంఘటితమవండి, పోరాడండి” అనే అంబేద్కర్ మహోన్న త సందేశం నేటికీ కోట్లాది మందికి మార్గదర్శకం అయింది.ఈ మహనీయుని ఆశయాలను ఆచరణలో చూపిస్తూ సమా జానికి సేవ చేస్తున్న వ్యక్తుల్లో జిల్లా కేంద్రానికి చెందిన నవీన్ ఒకరు.నవీన్ అర్థశాస్త్ర ఉపాధ్యాయుడిగా తనవృత్తి జీవితం ప్రారంభించి, సుమారు 15 సంవత్సరాల పాటు ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు బోధన అందిస్తున్నారు. ఈ కాలంలో ఆయన అనేకమంది విద్యార్థుల జీవితాలను మా ర్చే విధంగా శ్రద్ధతో బోధించారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, జీవిత విలువలు, సమాజంపై బాధ్యత, స్వీయ అభివృద్ధి వంటి అంశాలను కూడా విద్యార్థులకు బోధించడం ఆయన ప్రత్యే కత. ఆయన ప్రభుత్వ గురుకుల విద్యా వ్యవస్థలోకి అడు గుపెట్టి, గత నాలుగు సంవ త్సరాలుగా మైనారిటీ గురుకుల పాఠశాలలో సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఎకలవ్య గురుకుల పాఠశాలలో ఉపా ధ్యాయుడిగా విధులు నిర్వ హిస్తూ, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నారు. గురుకుల పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు ప్రధానంగా పేద, దళిత, ఆదివాసీ వర్గాలకు చెందిన వారే కావడంతో, వారి సమ స్యలను దగ్గరగా అర్థం చేసు కుని పరిష్కార మార్గాలు చూ పడంలో ఆయన ముందుం టున్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే, అంబేద్కర్ ఆలో చనలతో ప్రేరణ పొందిన నవీన్ “ఫీడ్‌బ్యాక్‌టు సొసైటీ” అనే భావనను తన జీవిత లక్ష్యంగా మార్చుకున్నారు. సమాజం తనకు ఇచ్చిన అవ కాశాలను తిరిగి సమాజానికే అందించాలనే సంకల్పంతో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు.ప్రత్యేకంగా ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మా నేసే పరిస్థితుల్లో ఉన్న పేద వి ద్యార్థులపై ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. హాస్టల్ ఫీజులు, కాలేజీ ఫీజులు చెల్లిం చలేక చదువు మానేసి ఇంటి పనులు లేదా చిన్నచిన్న పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న విద్యార్థులను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అంది స్తున్నారు. ఈ క్రమంలో “మహా ఆదిసేవా సమితి” అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థిక స హాయం అందిస్తూ, వారి విద్య ను కొనసాగించేలా చేస్తున్నా రు.ఇప్పటివరకు దాదాపు 15 మంది విద్యార్థులకు సుమారు రూ. 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించి, పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, కాలేజీ అడ్మిషన్ ఫీజులు, హాస్టల్ ఫీజులు వంటి అవసరాలను తీర్చారు. ఈ సహాయం వల్లచదువు మానేయాల్సిన పరిస్థితుల్లో ఉన్న విద్యార్థులు తిరిగి విద్యా మార్గంలోకి వచ్చి, తమ లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగుతున్నారు.నవీన్ సేవలు కేవలం ఆర్థిక సహాయానికి మాత్రమే పరి మితం కావడం లేదు. విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇవ్వ డం, కెరీర్‌పై అవగాహన క ల్పించడం, పోటీ పరీక్షల కోసం ప్రోత్సహించడం వంటి అంశాల్లో కూడా ఆయన చురుకుగా వ్యవహరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యపై అవగాహన కల్పిస్తూ, తల్లిదండ్రులను కూడా ప్రేరేపిస్తున్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా నవీన్ సేవా కార్యక్రమాలు మరింత ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. అంబే ద్కర్ ఆశయాలను కేవలం మాటల్లో కాకుండా కార్యరూ పంలో చూపించడం ద్వారా ఆయన సమాజానికి ఒక ఉత్త మ ఆదర్శంగా నిలుస్తున్నారు. సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలను జీవి తంలో ఆచరిస్తూ, ఇతరులకు కూడా ప్రేరణ నిస్తున్నారు. స్థానిక ప్రజలు, విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు నవీన్ సేవలను ప్రశంసిస్తూ, ఆయన వంటి వ్యక్తులు సమా జంలో పెరిగితేనే నిజమైన సామాజిక మార్పు సాధ్యమ వుతుందని అభి ప్రాయపడుతున్నారు. అంబేద్కర్ జయం తి సందర్భంగా ఆయన చేస్తు న్న సేవలు మరెందరికో మార్గదర్శకంగా మారాలని ఆకాం క్షిస్తున్నారు. సమాజం కోసం జీ వించడం గొప్పదనం. అదే అం బేద్కర్ సందేశం” అనే భావ నతో ముందుకు సాగుతున్న నవీన్, నిజంగా బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి అని చెప్పడంలో ఎలాంటి సందే హం లేదు.




## జాతీయ రోడ్డు భద్రతా ఎక్స లెన్స్ అవార్డు 2026’ ఆదిలా బాదు జిల్లా రవాణా శాఖ కైవ సం

**అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** రోడ్డు భద్రతపై ఆదిలాబాద్ జిల్లా యంత్రాంగం, రవాణా శాఖ చేపట్టిన వినూత్న ప్రచా రానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. రవాణా రంగంలో విశేష కృషి చేసినందుకు గాను ఆదిలాబా ద్ జిల్లాకు 2వ జాతీయ రోడ్డు భద్రతా ఎక్సలెన్స్ అవార్డు- 2 026’ దక్కింది. బెంగళూరు లో జరిగిన ప్రతిష్టాత్మక కార్యక్ర మంలో ఈ పురస్కారాన్ని జి ల్లా రవాణా శాఖ అధికారులు అందుకున్నారు. క్షేత్రస్థాయిలో రవాణా నిబంధనల అమలుతో పాటు, ప్రజల మనసుల ను హత్తుకునేలా చేపట్టిన ఈ కార్యక్రమాల అమలుతో జాతీయ స్థాయి పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా సోమ వారం కలెక్టర్ క్యాంపు కార్యా లయంలో రవాణా శాఖ అధి కారులు జిల్లా కలెక్టర్ రాజర్షి షాను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు దక్కిన ఈ గౌరవం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఇదే ఉత్సాహంతో జిల్లాలో రోడ్డు భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ఆయన సూచించారు.అనంతరంర వాణా శాఖ ఆధ్వర్యంలో రో డ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ ఏప్రిల్ 13 నుండి 18వ వరకు నిర్వ హించే వారోత్సవాలకు సంబంధించిన ప్రత్యేక కరపత్రాలు, స్టి క్కర్లు, బ్యానర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో రవాణా శాఖ అధికారి ర వీందర్ కుమార్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీనివా స్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పె క్టర్ కె. హరీంద్ర కుమార్, అసి స్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్లు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం, డిఎం, ఇతర అధికారు లు, సిబ్బంది, తదితరులు పా ల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు

**నిషాన్ఘాట్ గ్రామ ప్రజల సమ స్యలు పరిష్కరించాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేస్రం భాస్కర్**

**కలెక్టర్ కార్యాలయం ముట్టడి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమా లు చేపడతామని సిపిఐ కార్యవర్గ సభ్యులు మేస్రం భాస్కర్ హెచ్చరించారు. మారు మూల గిరిజన గ్రామమైన నిషాన్ ఘాట్ గ్రామ ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలకు పట్టాలు, కరెంట్, రోడ్డు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు. ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కో సం ఉద్యమాలకు సిద్ధం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యు లు మేస్రం భాస్కర్ పిలుపునిచ్చారు. ప్రజల ప్రాణాల మీద మోపబడుతు న్న భారాలను చూసి కూడా మౌనం వహిస్తు న్న ప్రభుత్వ వైఖరిని ఖండి స్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పోరాడా ల్సిన అవసరం ఉందన్నారు. దేశ, రాష్ట్రవ్యాప్తంగా పెరుగు తున్న నిరుద్యోగం, ధరల పెరు గుదల, విద్య, వైద్య రంగాల ప్రైవేటీకరణ, రైతుల సంక్షో భం, కార్మికుల హక్కుల ఉల్లం ఘన వంటి సమస్యలు ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నె ట్టుతున్నాయన్నారు. ప్రభు త్వాలు కార్పొరేట్ సంస్థల ప్ర యోజనాల కోసం పనిచేస్తూ, సాధారణ ప్రజల సమస్యలను పూర్తిగా విస్మ రిస్తున్నాయ న్నారు. పేద, మధ్యతరగతి ప్రజల జీవన పరిస్థితులు రోజు రోజుకూ దారుణంగా మా రుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అదే విధంగా గత కొ న్ని సంవత్సరాలుగా పేదలు ప్రభుత్వ ,భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకొని బ్రతుకు తున్నారని, కనీస మౌలిక సదు పాయాలు లేవన్నారు. నీషాన్ గాట్ ప్రాంతాల్లో కరెంట్, మంచి నీరు,రోడ్లు లేవు. ప్రజలు మరో మార్గం లేక కష్టాలు పడుతూ గుడిసెళ్ళల్లో




ఉంటు న్నారన్నారు. దేశానికి స్వా తంత్రం వచ్చి 77 ఏళ్ళు గడిచి నా పేద ప్రజలకు కనీసం ఇళ్లు లేకపోవటం అత్యంత విషాద కరమ న్నారు. కాంగ్రెస్ పార్టీ ప్ర జలకు ఇచ్చిన హామీలను అ మలు చేయాలని ఇళ్ల స్థలాల పట్టాలు, కరెంట్, రోడ్డు సౌక ర్యాలు కల్పించాలని అన్నా రు. ప్రతి పక్ష పార్టీలు అబద్ధా లను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ రాజకీయ పబ్బం గడుపు కుంటున్నారే తప్ప ప్రజల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఈ సందర్భంగా సీపీఐ ఆదిలాబాద్ పట్టణ కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో మన దేశంలో అనేక పరిశ్రమలు హోటల్స్, హాస్టల్స్ సిలిండర్ సరఫరా లేక మూతపడుతు న్నాయన్నారు. మన ప్రధాని నరేంద్రమోదీ మౌనం వహిస్తు దేశ ఆర్థిక వ్యవస్థను పతనం చేస్తున్నాడని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా భారత దేశం అన్ని దేశాలతో స్నేహ సంబంధాలను కలిగి ఉన్నదని, కానీ నేడు సార్వభౌమాధి కారాన్ని అమెరికా ముందు తాకట్టు పెడుతున్న మోదీ నిర్ణ యాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్మిస్తామన్నారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కె. కృష్ణా స్వామి, జి. కేశవ్, పి. సంగీత సుర్పం. కృష్ణ, ఎస్ కె. భాను నిస్సర్, భూమ్మన్న షబానా ఖాన్, సుజాత పి. సునీత, అమీర్, అల్లాఉద్దీన్ శంకర్ రావు టి. శంకర్ హరినాథ్ రావు, స్వామి కంబ్లె మారుతీ, బాబు ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ఆదివాసులకు ప్రత్యేక డ్రైవింగ్ లైసెన్సులు



**ఐదు మండలాల యువతకు -- 205 లైసెన్సులు**

**రాష్ట్ర డిజిపి బి.శివధర్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసి యువతకు డ్రైవింగ్ లైసెన్సు లు అందజేయాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించింది. ఈ కార్యక్రమం రాష్ట్ర డిజిపి బి శివ ధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రా రంభమైంది. అరైవ్ అలైవ్ కా ర్యక్రమంలో భాగంగా సోమ వారం ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన ఉచిత డ్రై వింగ్ లైసెన్స్ కార్యక్రమంలో పాల్గొని డ్రైవింగ్ లైసెన్స్ పొం దిన వారికి లైసెన్సులను అందజేశారు. ఈ డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో నార్నూర్, గాదిగూడ, సిరికొండ, బజార్ హత్నూర్, భీంపూర్ మండలాలకు చెందిన యువతీ యువకులకు మొత్తం 205 డ్రైవింగ్ లైసె న్సులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి శివ ధర్ రెడ్డి మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగం గా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఆదివా సి యువతకు



ఉపాధి అవకా శాలు పెంచడం లక్ష్యంగా ఈ మేళా నిర్వహిస్తున్నా మని తెలిపారు. యువత తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటి స్తూ రోడ్డు భద్రతకు సహకరిం చాలని, రోడ్డు నియమాలను పాటిస్తే ప్రాణనష్టాన్ని ఆస్తి న ష్టాన్ని తగ్గించవచ్చని సూచిం చారు. ఎట్టి పరిస్థితులోను డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని రాంగ్ సైడ్ ప్రయాణం త్రిబుల్ రైడింగ్ ప్రయాణం వల్ల ప్రమా దాలు సంభవించే ఆస్కారాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సక్రమ మార్గంలో ప్రయా ణించడం వల్ల ఎలాంటి ఆపద సంభవించదని తెలిపారు. ఆదివాసీల కు ఇలాంటి కా ర్యక్రమాన్ని అందజేసిన జిల్లా పోలీసు యంత్రాం గాన్ని ప్రత్యే కంగా అభినందించారు. సహ కరించిన రోడ్డు ట్రాన్స్పోర్ట్ శా ఖకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎ స్ రాహుల్ కాంత్, ఆదిలాబా ద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజ ర్వు సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



**బోథ్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలో గల 70 సంవత్సరాల పురాతనమైన మార్కండేయ నూతన ఆలయ నిర్మాణనికి సోమవారం నిర్వహించిన భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలా పల కాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం దేవుడి కల్పించిన వరమని అన్నారు. ఆ మార్కండేయుడే తన గుడి నిర్మాణానికి నా ద్వారా మోక్షం కల్పించుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, నారాయణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజురెడ్డి, రూప్చంద్ రవి, అంబాజి, సురేందర్ యాదవ్, మల్లేష్, ప్రశాంత్, రమణ గౌడ్, ప్రవీణ్, సాగర్ రెడ్డి, గంగమల్లు పాల్గొన్నారు.

## జనగణన 2027 కు సంబంధించి, ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**జనగణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోలికెరీ**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 13 ,( ప్రజా జ్యోతి ).**జనగణనలో–2027 భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శ కంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోలికెరీ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో భాగంగా, త్వరలో నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వై జర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, జనగణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గృహ గణన ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్ధృతం అవుతున్న కరెంటోల్ల సమ్మె

**ఆర్టిసన్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం**

**ఉప ముఖ్యమంత్రి బట్టి విక్ర మార్క ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**6 వ రోజుకు చేరిన విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల సమ్మె మోకాళ్లపై నిల్చొని నిరసన**




**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** విద్యుత్ శాఖలో ఆర్టిసన్ కార్మి కులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల ని డిమాండ్ చేస్తూ చేపడుతున్న కరెంటోల్ల సమ్మె కొనసాగుతోంది. గత 8 న ప్రారంభమైన ఈ సమ్మెనేటికీ (సోమవారం) 6వ రోజుకు చేరుకుంది. రోజురోజుకు వా రి సమ్మె ఉధృతం అవుతోంది. విద్యుత్ కా ర్మికుల డి మాండ్లపై ప్రభుత్వం ఏ మాత్రం స్పందించక పోవడంతో వారు వారి సమ్మె ను కొనసాగి స్తూనే ఉన్నారు. దీంతో విద్యు త్ వినియోగదారులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారో నన్ను ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. తక్షణమే విద్యుత్ ఆర్టిసన్ కార్మికులస మస్య లను పరిష్కరించాలని ప్రజలు, విద్యుత్ కార్మిక ఉద్యోగ సంఘాల నాయకు లు డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో ఆర్టీస న్ కార్మికులు మోకాళ్ళ మీద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీవీ ఏఇ జె ఎ సి జిల్లా అధ్యక్షుడు లతీ ఫ్ మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క విద్యుత్ ఆర్టిసి ఉద్యోగుల ఇచ్చిన హామీలను వెంట నే నెరవేర్చా లని డిమాండ్ చేశారు గత వారం రోజులుగా తాము సమ్మె చేస్తున్నప్ప టికీ ప్రభుత్వం దిగి రాకపోవడం అస్యాస్ప దంగా ఉందన్నారు. ప్రభుత్వం, యజమా న్యాలు దిగివచ్చే వరకు తమ ఆందోళనలు కొనసాధగి స్తూనే ఉంటామని హెచ్చరించా రు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన 2023 పాదయాత్రలో వి ద్యుత్ ఆర్టిస న్ కార్మికులకు ఇచ్చిన ప్రధాన హామీల అమలు ప్రక్రియ ప్రస్తుతం కీలక దశ లో ఉందని, ఏప్రిల్ 2026 నాటి తాజా సమాచారం ప్రకారం దీనిపై ఉన్న స్పష్టత ఇక్కడ ఉందని ప్రశ్నించారు. ఆర్టిసన్ కార్మి కుల సమస్యలను శాశ్వ తంగా పరిష్క రించడానికి ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఏప్రిల్ 12, 2026న ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని పేర్కొ న్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల ప్రకారం, ఆర్టి సన్ల రెగ్యులరైజేషన్, సర్వీస్ రూల్స్ అమలు, వేతనాల స మస్యలపై ఈ కమిటీ తుది నిర్ణయం తీసుకోనుందని అన్నారు. విద్యుత్ సంస్థల అధికారులతో ప్రతి నెల ఉ ద్యోగ సంఘాలు సమావేశమై సమస్యలను చర్చించాలని భట్టి విక్రమార్క ఆదేశించారని పేర్కొన్నారు. తనపాదయాత్ర లో ఇచ్చిన ప్రధాన హామీలు - అమలు డిమాండ్లు ఆర్టిసన్ కార్మికులు ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న వేళ, వారు పాదయాత్రలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చా లని కోరారు.ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ ఆర్టి సన్లకు కూడా రెగ్యులర్ ఉద్యో గులతో సమానంగా సర్వీస్ రూల్స్ వర్తింప జేయాలని,విద్యార్హత ఆధారంగా హోదా మార్పు చేయాలని, కార్మికుల చదు వును బట్టి వారిని తగిన కేడ ర్లలోకి మార్చాలని మిగిలి పోయిన వారి గుర్తింపు చేసి 2016 డిసెంబర్ 4 కంటే ముందు నుండి పనిచే స్తున్న అర్హత గల కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టి సన్ లుగా గుర్తించాలని డి మాండ్ చేశారు. పీ ఆర్సీ అ మలు చేసి 2026 వేతన సవరణను వెంటనే అమలు చే యాలనేది కార్మికుల మరో ప్రధాన డిమాం డ్ అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం కమి టీని ఏర్పాటు చేసినప్పటికీ, కార్మికులు తమ డిమాండ్లు పూర్తిగా నెరవేరే వరకు సమ్మె కొనసాగిస్తామని ప్రకటించారు. ప్రస్తుతం చర్చలు కొనసా గుతున్నాయి, కాబట్టి పూర్తి స్థాయిలో హామీలు అమలు కావడానికి కమిటీ నివేదిక వచ్చే వరకు వేచి చూడాల్సి ఉంటుందని అన్నారు. భే షర తుగా విద్యుత్ సంస్థలు, ప్రభు త్వం ఆర్టిసన్ కార్మికుల సమ స్యలను పరిష్కరిం చాలని, లేనట్లయితే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో టి వి ఏ ఇ జేఏసీజిల్లా అధ్యక్షులు లతీఫ్, జిల్లా సెక్రె టరీ సంజీవ్ నాయక్, కార్యదర్శి మోషిన్ ఖాన్, మహేష్, అశోక్, అజయ్, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తి ఉన్న యువత ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 13 ,( ప్రజాజ్యోతి ).**కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న 'ప్రధానమం త్రి ఇంటర్న్‌షిప్ పథకం' మూడో దశలో జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభి లాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. యువతకు తమ నైపుణ్యాలు పెంపుదల చేసుకు నేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని పేర్కొన్నారు .ఈ ఇంటర్న్‌షిప్ 6 నుండి 12 నెలల వరకు ఉంటుందని అన్నారు. ఇందులో ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం (స్టైఫండ్), ఒకసారి అదనంగా ఇచ్చే ప్రోత్సాహకం (గ్రాంట్) 6 వేల రూపాయలు అందుతాయని వివరించారు. దీంతోపాటు అభ్యర్థులకు పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్ష బీమా యోజన వంటి పథకాల కింద ఉచిత బీమా సౌకర్యం కల్పించబడుతుందని వివరించారు. 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్హత: 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, పిజి చదివిన, చివరి సంవత్సరం చదువుతున్న వారు అర్హులని అన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం 12 లక్షలకు మించరాదని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు తమ మొబైల్ నంబర్, ఆధార్, ఇతర విద్యార్హత పాత్రలు, ఫోటోలతో, ప్రై మినిస్టర్ ఇంటర్న్షిప్ స్కీం పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చునని వివరించారు. అభ్యర్థులు గరిష్టంగా మూడు ఇంటర్న్‌షిప్ ఆప్షన్లను ఎంచుకునే అవకాశం ఉందని తెలిపారు. మరింత సమాచారం కోసం కలెక్టరేట్ లోని జిల్లా పరిశ్రమల కార్యాలయం, లేదా టోల్-ఫ్రీ నంబర్ 1800 11 6090 ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

## ఆశ వర్కర్లపై ప్రభుత్వం చిన్న చూపు

**మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** ఆశా తోనే గ్రామ ఆరోగ్యం మె రుగుపడుతుందని, అలాంటి ఆశ వర్కర్ల పైన రాష్ట్ర ప్రభు త్వం చిన్న చూపు చూడడం సమంజసం కాదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నా రు. సోమవారం పట్టణంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బి ఆర్ టి యు ఆధ్వర్యం లో ఆశా వర్కర్ ల సమావేశా న్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి జోగు రామన్న, స్టేట్ నాయకులు రాంబాబు, ఆశ వర్కర్ యూ నియన్ ప్రెసిడెంట్ సంతోష పాల్గొన్నారు.మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ గ్రామాలలో ఆశా వర్కర్ లతో గ్రామ ఆరోగ్యం మెరుగుపడు తుంది అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఆశా వర్కర్ గు ర్తించి వారికి ఒకటో తారీకు నా వేతనాలు అందించిందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభు త్వం లో ఆశా వర్కర్ల పై చిన్న చూపు చూస్తూ వేతనాలు కూడా ఇవ్వకుండా ఆశ కు టుంబాలను తీవ్ర ఇబ్బందుల కు గురి చేస్తుందన్నారు. ఎంపీ లు ఎమ్మెల్యేలు సర్పంచులు ప్రతి ఒక్కరూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా గ్రామ ఆరోగ్యం పై దృష్టి సారించాల్సి న అవసరం ఉందన్నారు.ఆశా వర్కర్లతో కలిసి బిఆర్ఎస్ ప్ర భుత్వంలో ఎమ్మెల్యే ఎంపీల తో గ్రామాలలో ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరి గిందన్నారు.. టిఆర్ఎస్ పార్టీ ఆశా వర్కర్లకు ఎల్లవేళలా అం డగా ఉంటుందని వారి సమ స్యల పరిష్కారానికి పోరాటా లు సమ్మె కార్యక్రమాలు చేప డతామన్నారు. స్టేట్ నాయకు లు రాంబాబు మాట్లాడుతూ వచ్చే నెల 15 నుండి ఆశా వ ర్కర్ల సమస్యలపై సమ్మెకు చే పడతామని, ఆశల సమస్యల పరిష్కారానికి బి ఆర్ టి యు పోరాడుతుందన్నారు. గ్రామా లలో ఆరోగ్యం పై ఆశా వర్కర్ల ప్రాధాన్యం ఎంతో ఉందన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం మేని ఫెస్టోలో ఆశలకు 18 వేల వే తనాలు ఇస్తామని, కనీసం వేతనాలను కూడా అందించ కపోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. కనీసం ఒకటవ తా రీకు జీతాలు కూడా వేయలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. డాక్టర్లు ఏఎన్ ఎంలు ఆశాలపై అధిక పని ఒత్తుడే పెంచుతూ తీవ్ర ఇ బ్బందులకు గురి చేస్తున్నార న్నారు వీరికి 18 వేల జీతం తో పాటు వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ ప్రెసిడెంట్ సంతో ష, జిల్లా అధ్యక్షురాలు సరస్వ తి, జిల్లా ఇన్చార్జ్ అశోక్, వీణ, ఆశా వర్కర్లు, తదితరు లు పాల్గొన్నారు,

## జిల్లాకు వచ్చిన రాష్ట్ర డిజిపి కి ఘన స్వాగతం





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ ,13 ,( ప్రజా జ్యోతి )** జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభోత్సవానికి, సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డికి, పట్టణంలోని గ్రామీణ పోలీస్ స్టేషన్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలలు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం వీరు పోలీస్ గెస్ట్ హౌస్ లో సమావేశమై పలు అంశాలు చర్చించారు.డీజీపీకి స్వాగతం పలికిన వారిలో అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, సాయి కిరణ్, తదితరులు ఉన్నారు.

# ప్రజలంతా ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవాలి



కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 13 ,( ప్రజాజ్యోతి ).**ప్రజలు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.సోమవారం సాయంత్రం సారంగాపూర్ మండలం ధని గ్రామంలో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేసి, అరైవ్ లైవ్ కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాల్గొన్నారు. వీరికి గ్రామస్థులు పూల మొక్కలు అందించి, స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజల్లో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేసి, అరైవ్ లైవ్ వారోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలలో ఎంతో మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించుకోవచ్చు అని అన్నారు. గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, గ్రామ రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కమిటీ ద్వారా గ్రామంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించేలా చొరవ చూపాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పకడ్బందీగా పాటించడం వల్లనే వాహనదారులు తిరిగి ఇండ్లకు సురక్షితంగా చేరుకోగలుగుతారని వివరించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇప్పటికే పారిశుధ్య పనులు పూర్తిచేసుకుని, ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించుకున్నామని అన్నారు.గ్రామంలో బ్రిడ్జి సమస్య ఉందని గ్రామస్తులు కలెక్టర్ దృష్టిని తీసుకురాగా, స్పందించిన కలెక్టర్, బ్రిడ్జి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, ప్రజలంతా రోడ్డు భద్రత నియమాలు బాధ్యతగా పాటించాలని అన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నిర్మూలించగలుగుతామని చెప్పారు. జిల్లాలో ఇటీవలి రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలకు ఎంతో నష్టం కలిగిందని అన్నారు. గ్రామంలో ఏర్పాటు అయిన గ్రామ రోడ్డు భద్రత కమిటీల ద్వారా, గ్రామస్థులు తప్పనిసరి రోడ్డు భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హెల్మెట్ లేనిదే ద్విచక్ర వాహనాలు నడపరాదని, లైసెన్స్ సహా, వాహనాలకు అన్ని పత్రాలు ఉంచుకోవాలన్నారు. సీట్ బెల్ట్ తప్పని సరి ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు అదుపు చేసే సామర్థ్యం ఉండదని, ఎట్టిపరిస్థితుల్లో మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని పేర్కొన్నారు. అనంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ ఏప్రిల్ 13 నుండి 18వ వరకు నిర్వహించే వారోత్సవాలకు సంబంధించిన ప్రత్యేక కరపత్రాలు, స్టిక్కర్లు, బ్యానర్లను కలెక్టర్, ఎస్పీలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయికిరణ్, డిపిఓ శ్రీనివాస్, ఎంవిఐ మహేందర్, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత రావు, ఆర్ అండ్ బి ఈఈ సుభాష్, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, సర్పంచ్ పోతన్న ఉప సర్పంచ్ నారాయణ, ఇతర అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 16న 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' మండలస్థాయి సదస్సులు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి)**జిల్లాలో ఏప్రిల్ 16వ తేదీన నిర్వహించనున్న 'ప్రజా పాల న - ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సదస్సులను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధి కారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీట్ నిర్వహించి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' మండల స్థా యి సదస్సుల నిర్వహణ, వేస విలో త్రాగునీటి సరఫరాపై కార్యాచరణ ప్రణాళిక పై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ, ఈ నెల ఏప్రిల్ 16 న మండల సదస్సులలో ప్రజా ప్రతినిధులం దరినీ భాగస్వా ములను చేయాలని సూచించారు. సదస్సుల నిర్వహణ లో భాగంగా పోషణ్ మాస్ స్టాల్స్‌తో పాటు గర్భిణీలకు సీమంతాల కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా, పంటల మార్పిడి, సాయిల్ హెల్త్ కార్డ్‌ల ప్రయోజనాల పై రైతులకు అవగాహన కల్పించాలన్నా రు. గత పది రోజులుగా జిల్లాలో జరిగిన పారిశుధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, హెల్త్ వారోత్సవాల విజయాలను ఫోటోలతో కూడిన ఇన్ఫోగ్రాఫిక్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో వివరించాలని ఎంపీ డీఓలను ఆదేశించారు. అలాగే, బాల్యవివాహ రహిత పంచాయతీలుగా తీర్మానం చేసిన గ్రామాలకు ప్రత్యేక గుర్తింపు నివ్వాలని సూచించారు.వేసవి తీవ్రత దృష్ట్యా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్డ బ్ల్యూఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథ కు అంతరాయం కలిగితే ప్రత్యామ్నాయ వనరులను సిద్ధం చేయాలని, అవసరమై తే ట్యాంకర్ల ద్వారా ప్రజల నివాసాల వద్దకే నీటిని సరఫరా చేయాలని స్పష్టం చేశారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలను యుద్ధ ప్రాతిపదికన క ల్పించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సుల్లో అంగన్వాడీ టీ చర్లకు మొబైల్ ఫోన్లు, కళ్యా ణ లక్ష్మి చెక్కులు, ఇతర ప్రభు త్వ లబ్ధిని పంపిణీ చేసి విజ యవంతం చేయాలని పిలుపు నిచ్చారు.అనంతరం 8వ పోషణ పక్వాడ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ గూగు ల్ మీట్, పోస్టర్ ఆవిష్కరణ లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, జడ్పీ సీఈఓ రవి, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ము న్సిపల్ కమిషనర్ రాజు, డిపి ఓ రమేష్, మిషన్ భగీరథ ఈ ఈ చంద్రమోహన్, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, ఎంపీడీవోలు, తహసీ ల్దార్లు, సీడీపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధిచేసి పూలమాల వేసి దీపా రాధన నిర్వహించిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు



**ఏప్రిల్ 13, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గం కౌటాల మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏప్రిల్ 14 తేదీ రోజున నిర్వహించ బడే అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు. అనంతరం దీపారాధన నిర్వహించి స్వతంత్ర భారతదేశంలో వారు చేసిన సేవలను కొనియాడుతూ...ఈ సందర్భంగా శాసన సభ్యులు హరీష్ రావు మాట్లాడుతూ నవీన భారత నిర్మాణంలో ప్రముఖులైన డా.బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక న్యాయం దిశగా భారతదేశాన్ని నడిపించారని తెలిపారు. వారి స్ఫూర్తితో ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త ముందుకు సాగి వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మండల అధ్యక్షులు కుంచాల విజయ్,మాజీ జడ్పీ టీసీ ఎల్ములే మల్లయ్య,మాజీ ఎంపీటీసీ దుర్గం మోతిరాం, బండు రావు, భాజపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నవారు

## దక్షిణ గోండ్వానా గోండు రాజు మొకాసి స్మారక జెండా పూజలో

పాల్గొన్న సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు



**ఏప్రిల్ 13, సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి (ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని ఆదివాసీ గ్రామమైన మేడిపల్లిలో దక్షిణ గోండ్వానా గోండు రాజు మోకాసి స్మారక జెండా పూజ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిర్పూర్(టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ రావు గోండురాజు పూజ నిర్వహించారు. అనంతరంఈ సందర్భంగా శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ.. మేడిపల్లి గ్రామానికి 154 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని అన్నారు. కానీ ఫారెస్ట్ శాఖ వారి ఆంక్షలతో కొన్ని ఇండ్ల నిర్మాణం ఇంకా మొదలు కాలేదని, సమస్యను పరిష్కరిస్తా మని తెలిపారు. సిర్పూర్ (టి) నుండి మాలిని వరకు బీటీ రోడ్డు మరియు రెండు బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులను కేటాయించి అనుమతులు ఇచ్చేలా ఒత్తిడి తీసుకొస్తా మని తెలిపారు.రాయి దర్బార్ లో గిరిజనుల సమస్యలపై అధ్యయనం జరిగిందని అన్నారు. గిరిజనుల స్థితిగతులను మెరుగుపరిచే విధంగా ఐటీడీఏ లను బలోపేతం చేయాలని తద్వారా ఆదివాసులకు మెరుగైన సదుపాయాలు ఉద్యోగాలు కల్పించే విధంగా తీర్మానించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రహీముద్దీన్ ఎంపీడీఓ సత్యనారా యణ,ఆదివాసి నాయకులు సిడామ్ అర్జు మాస్టర్, కూర్సెంగా మోతిరాం, సుర్పం మారు, సర్పంచ్లు వెడ్మా భీమ్రావు, మానేపల్లి శ్రీనివాస్, సిడామ్ మాణిక్ రావు, చణకపురే లావణ్య, ఒడ్డేటి నాగమణి నానయ్య, దుర్గం ప్రశాంత్, సాయి, గణేష్, బాబు దండిగ, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మొదలైన “అరైవ్ అలైవ్” కార్యక్రమం
# రోడ్ సేఫ్టీపై భారీ అవగాహన కార్యక్రమాలు

**ప్రతీ గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటు**

**రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**

**ప్రమాదాల తగ్గింపునకు తారక మంత్రం -- డిఫెన్సివ్ డ్రైవింగ్**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 13 ,(ప్రజాజ్యోతి ).**రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ, రవాణా శాఖలు సంయుక్తంగా “అరైవ్ అలైవ్” పేరిట జిల్లా వ్యాప్తంగా ఈరోజు నుండి వారం రోజుల పాటు (ఏప్రిల్ 13 నుండి 18 వరకు) రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడుతాయి.ఇందులో భాగంగా ఈరోజు సారంగాపూర్ మండలం ధని గ్రామంలో ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, పాల్గొన్నారు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ “అరైవ్ అలైవ్” కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు, రక్షణాత్మక డ్రైవింగ్ (డిఫెన్సివ్ డ్రైవింగ్) నియమాలు, అలాగే హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత గురించి పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించి, రోడ్డు భద్రతకు సంబంధించి బ్రోచర్ లు విడుదల చేయడం జరిగింది. దీంతో పాటు జిల్లాలోని ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల పరిధి లోని గ్రామాల్లో, గ్రామ సభలను నిర్వహించి గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామాల్లోని కమిటీ సభ్యులతో రహదారి భద్రతపై ప్రమాణం చేయించడం తో పాటు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం వేగ పరిమితులను పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాల పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ ప్రమాదాల తగ్గింపున కు తారక మంత్రం డిఫెన్సివ్ డ్రైవింగ్ అని,ఈ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు పాటించడం వలన చాలా వరకు రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, ఎవరు కూడా ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అంతేకాకుండా మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవ్ చేయరాదని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.ఈ రోడ్డు భద్రత అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,,ఏఎస్పీ సాయి కిరణ్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, రవాణా శాఖ అధికారి మహేందర్, తహసీల్దార్ సంధ్యా రాణి,ఎం.పి.డి.ఓ లక్ష్మీ కాంత్ రావు, ఏ.ఎం.సి చైర్మన్ అబ్దుల్ హదీ,ఇన్స్పెక్టర్ కృష్ణ,ఎస్ఐ శ్రీకాంత్, రవాణా శాఖ అధికారులు సర్పంచ్ పోతన్న, ఉప సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం

**సిర్పూర్ (టి)ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు**




**ఏప్రిల్ 13, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని కాగజ్ నగర్ మండలం పట్టణం లోని ప్రజా లైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రతి మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వ హిస్తున్నామని అన్నారు. కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారుఈఅవకాశాన్ని సద్వినియోగం తీసుకోవాలని కోరారు. వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఓటరు గుర్తింపు కార్డు జిరాక్స్ (2), ఆధార్ కార్డు జిరాక్స్ (2), రేషన్ కార్డు జిరాక్స్ (2), 2 ఫోటోలు తీసుకొని రావాలని సూచించారు. మరిన్ని వివరాల కొరకు ప్రజా లైఫ్ కేర్ హాస్పిటల్ చరవాణి: 8008880802 పై సంప్రదించాలని సిర్పూర్ (టి) ఎమ్మెల్యే , ప్రజా బంధు ఫౌండేషన్ అధ్యక్షులు పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.

## ఉపాధిహామీలోఉత్తమ ప్రతిభ కనబరిచిన ఫీల్డ్ అసిస్టెంట్లను షాలువలతో సన్మానించి నగదు తోపాటు జ్ఞాపికలను బహుకరించి సత్కరించిన జిల్లా కలెక్టర్ కె. హరిత



**ఏప్రిల్ 13, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా జిల్లాలో అత్యధికంగా కూలీల సమీకరణ (లేబర్ మొబలైజేషన్) చేపట్టి లక్ష్య సాధనలో విశేష కృషి చేసిన ఫీల్డ్ అసిస్టెంట్లను జిల్లా కలెక్టర్ కె. హరిత ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సముదాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ప్రతిభ కనబరిచిన ఫీల్డ్ అసిస్టెంట్లను శాలువాల తో ఘనంగా సన్మానించి సత్కరించి,వారికి జ్ఞాపిక లను (నాగదును) బహుమతిగా అందజేశారు కూలీల సంఖ్యను మరింత పెంచాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు .జిల్లాలో ఉపాధి హామీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో కూలీల సమీకరణను ఇంకా ముమ్మరం చేయాలని అన్నారు. ప్రస్తుతం సాధించిన పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, రాబోయే రోజుల్లో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డి ఆర్ డి ఓ) బి. దత్తారావు, తిర్యాణి ఎంపీడీఓ వి. మల్లేష్, ఏపీఓ లతో పాటు సంబంధిత మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లపై ప్రభుత్వం చిన్న చూపు



మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** ఆశా తోనే గ్రామ ఆరోగ్యం మె రుగుపడుతుందని, అలాంటి ఆశ వర్కర్ల పైన రాష్ట్ర ప్రభు త్వం చిన్న చూపు చూడడం సమంజసం కాదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నా రు. సోమవారం పట్టణంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బి ఆర్ టి యు ఆధ్వర్యం లో ఆశా వర్కర్ ల సమావేశా న్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి జోగు రామన్న, స్టేట్ నాయకులు రాంబాబు, ఆశ వర్కర్ యూనియన్ ప్రెసిడెంట్ సంతోష పాల్గొన్నారు.మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ గ్రామాలలో ఆశా వర్కర్లతో గ్రామ ఆరోగ్యం మెరుగుపడు తుంది అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఆశా వర్కర్ గు ర్తించి వారికి ఒకటో తారీకు నా వేతనాలు అందించిందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆశా వర్కర్ల పై చిన్న చూపు చూస్తూ వేతనాలు కూడా ఇవ్వకుండా ఆశ కు టుంబాలను తీవ్ర ఇబ్బందుల కు గురి చేస్తుందన్నారు. ఎంపీ లు ఎమ్మెల్యేలు సర్పంచులు ప్రతి ఒక్కరూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా గ్రామ ఆరోగ్యం పై దృష్టి సారించాల్సి న అవసరం ఉందన్నారు.ఆశా వర్కర్లతో కలిసి బిఆర్ఎస్ ప్ర భుత్వంలో ఎమ్మెల్యే ఎంపీల తో గ్రామాలలో ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.. టిఆర్ఎస్ పార్టీ ఆశా వర్కర్లకు ఎల్లవేళలా అం డగా ఉంటుందని వారి సమ స్యల పరిష్కారానికి పోరాటాలు సమ్మె కార్యక్రమాలు చేప డతామన్నారు. స్టేట్ నాయకులు రాంబాబు మాట్లాడుతూ వచ్చే నెల 15 నుండి ఆశా వర్కర్ల సమస్యలపై సమ్మెకు చే పడతామని, ఆశల సమస్యల పరిష్కారానికి బి ఆర్ టి యు పోరాడుతుందన్నారు. గ్రామా లలో ఆరోగ్యం పై ఆశా వర్కర్ల ప్రాధాన్యం ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేని ఫెస్టోలో ఆశలకు 18 వేల వే తనాలు ఇస్తామని, కనీసం వేతనాలను కూడా అందించకపోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. కనీసం ఒకటవ తారీకు జీతాలు కూడా వేయలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. డాక్టర్లు ఏఎన్ ఎంలు ఆశాలపై అధిక పని ఒత్తిడి పెంచుతూ తీవ్ర ఇ బ్బందులకు గురి చేస్తున్నార న్నారు వీరికి 18 వేల జీతం తో పాటు వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ ప్రెసిడెంట్ సంతో ష, జిల్లా అధ్యక్షురాలు సరస్వ తి, జిల్లా ఇన్చార్జ్ అశోక్, వీణ, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు,

# రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే అత్యున్నత సేవ సిఐటియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





మంచిర్యాల, 13, ఏప్రిల్ (ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లా నస్పూర్ ప్రెస్ క్లబ్ ఆవరణలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరంను నిర్వహించారు. సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జనరల్ సెక్రటరీ తుమ్మల రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ, రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే అత్యున్నత సేవ అని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంపొందించుకొని అవసరమైన సమయంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. సికిల్ సెల్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం అత్యవసరమైందని, ఈ శిబిరాలు వారికి ఆశగా నిలుస్తాయని తెలిపారు. జిల్లాలోని వివిధ గనుల నుండి మొత్తం 146 మంది కార్మికులు రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. రక్తదానం చేసిన కార్మికులకు యూనియన్ నాయకులు అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ప్రెసిడెంట్ గుల్ల బాలాజీ, బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్‌తో పాటు మిడివెల్లి శ్రీనివాస్, సాయిల శ్రీనివాస్, శ్రీపతి బానేష్, పెరుక సదానందం, తోడే సుధాకర్, మేల్లం శ్రీధర్, ఇప్ప నరేష్, వెంకటరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, సమ్మయ్య, ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొనగా, రెడ్ క్రాస్ సొసైటీ తరపున కాసర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం, సిబ్బంది శిబిరంలో సేవలు అందించారు. వారికి యూనియన్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కొంతమంది అధికారులు కూడా ముందుకు వచ్చి రక్తదానం చేయడం విశేషంగా నిలిచింది.

## దరోగపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో

**పాల్గొన్న సర్పంచ్ బొట్టుపెల్లి కృష్ణవేణి**



**ఏప్రిల్ 13, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని పెంచికల్ పేట్ మండలం దరోగపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో పాల్గొన్న సర్పంచ్ బొట్టుపెల్లి కృష్ణవేణి దరోగపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొట్టుపెల్లి కృష్ణవేణి– హరీష్ పర్యవేక్షణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు.డా. కీర్తి పద్మ,జ్యోతి గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన మందులుఅందజేశారు. వైద్య సిబ్బంది గ్రామస్తులకు సాధారణ ఆరోగ్య సమస్యలపై సూచనలు ఇచ్చి,వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవా లని కోరారు.ఈ కార్య క్రమంలో పంచాయతీ సెక్రటరీ మధుకర్ వార్డు మెంబర్ లు,ఆశా కార్యకర్త సుజాత గ్రామస్తులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల త్వరిత పరిష్కారానికి అదనపు కలెక్టర్ ఆదేశాలు

**క్షేత్రస్థాయి పరిశీలనకు అధికారులకు సూచనలు**

**ఇళ్ల మంజూరు, భూమి వివాదాలపై వినతులు**

**ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఆశతో దరఖాస్తులు సమర్పిస్తారని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అర్జిదారుల నుంచి పలు దరఖాస్తులను స్వీకరించారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నూర్‌నగర్‌కు చెందిన సాజిదాబేగం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరగా, కెరమెరి మండలం ముఖద్దం గూడాకు చెందిన రాథోడ్ మనీషా గత సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన పత్రాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సాలేగూడాకు చెందిన ముంజం బాగుబాయి తన పూర్వీకుల భూమి కబ్జాపై ఫిర్యాదు చేయగా, మహారాజ్ గూడాకు చెందిన రాథోడ్ విజయ్ గ్రామంలో ఇప్పటికే ఉన్న సీసీ రోడ్డుపై మళ్లీ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. వాంకిడి మండలానికి చెందిన సంధ్యారాణి, అంకుసాపూర్‌కు చెందిన దుర్గం హోక్టు తమ సమస్యలను వినిపించారు. అలాగే ఈప్పల నవేగాం గ్రామానికి చెందిన మహమ్మద్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని మరోసారి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

## మందమర్రి కార్యాలయం ముందు సహారా బాధితుల ధర్నా

**ఫిక్స్ డిపాజిట్ చేసి కాలపరిమితి దాటిన మా డబ్బులను చెల్లించాలని ఆందోళన చేసిన బాధితులు**



**మందమర్రి, 13, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మందమర్రి మార్కెట్‌లో ఉన్న సహారా కార్యాలయం ముందు సోమవారం సహారా ఇండియా సంస్థలో డిపాజిట్ చేసిన బాధితులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన తమ డబ్బులు కాలపరిమితి ముగిసి 4–5 సంవత్సరాలు గడిచినా యాజమాన్యం తిరిగి చెల్లించకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపిన బాధితులు “మా డబ్బులు వెంటనే చెల్లించాలి” అంటూ నినాదాలు చేశారు. తమ కష్టపడి కూడబెట్టిన డబ్బులను వెంటనే ఇవ్వాలని, ఆలస్యం చేస్తే జిల్లా వ్యాప్తంగా శాంతియుత ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. లక్షలాది మంది సహారా బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణలు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మందమర్రి సహారా ఇండియా మేనేజర్‌కు తమ డబ్బులు వెంటనే చెల్లించాలంటూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు మరియు సహారా బాధితుడు గజెల్లి వెంకటయ్యతో పాటు సిహెచ్ సంజీవ్, డి రాజమౌళి, రామ్ నరేష్ బాబు, సిహెచ్ సంపత్, ఎస్ మధు, దుర్గం మల్లేశ్వరి, భేరి రమాదేవి, దూత లక్ష్మి, పాషా, అబేదా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అరటి పండ్లు, మజ్జిగ పంపిణీ చేసిన పోతపల్లి సర్పంచ్ పోషన్న



**ఏప్రిల్ 13, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పోత పల్లి సర్పంచ్ దుర్గం పోషన్న యువకులతో కలిసి అరటిపండ్లు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి ప్రశాంత వాతావర ణంలో ఉండేందుకు ఈ మజ్జిగ, అరటి పండ్లు చేసినట్లు నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో నాయకులు బండి వెంకటాచలం ఉప సర్పంచ్ గిరుగుల చిన్నయ్య, నాయకులు బండి మహేష్, చౌదరి గోపాల్, చౌదరి శ్రీకాంత్,ముత్తినేని తిరుపతి,కుబిడే రాజన్న,తెలిగ శంకర్, ఎల్కరి తిరుపతి,లంగారి ప్రకాష్,గంధం శేఖర్,తోగామ సాయికు మార్, అల్లూరి కిషన్, పంకజ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు